RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | గురువారం, ఆగస్టు 13, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 103 | పేజీలు: 8 | వెల : రూ.1



2లో కాంగ్రెస్ హత్య రాజకీయాలు చేస్తోంది: కేటీఆర్



## ఆగస్టు 14న పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ

**సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ**

**సమిష్టి ఐక్యతతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, ఆగస్టు 12 (వాయిస్ టుడే):** మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను ఆగస్టు 14న హైదరాబాద్‌లో ప్రతిష్ఠాత్మకంగా ఆవిష్కరించనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా సాయంత్రం 4 గంటలకు విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో బహిరంగ సభ ఉంటుందని వెల్లడించారు. మాసబ్‌ట్యాంక్‌లోని దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్‌లోని ఎస్.ఆర్. శంకరన్ కాన్ఫరెన్స్ హాల్‌లో విగ్రహావిష్కరణ ఏర్పాట్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు బీసీల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు బీసీ నాయకత్వానికి ప్రాధాన్యత కల్పించే దిశగా పూలే దంపతుల విగ్రహాలను హైదరాబాద్ నడిబొడ్డున ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు స్ఫూర్తినిచ్చిన జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే సేవలు, ఆశయాలను స్మరించుకునే ఈ కార్యక్రమంలో అన్ని బీసీ వర్గాలు సమిష్టిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రవ్యాప్తంగా వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, విద్యావేత్తలు, విద్యార్థులు, పౌర సమాజ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

### పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

కార్యక్రమ ప్రాంగణ అలంకరణ, సభా మైదానం, రవాణా, భద్రత తదితర అంశాలపై ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. వేదిక ఏర్పాట్లను ప్రోటోకాల్

- మిగతా 2వ పేజీలో

# గోదావరి జలాలను గరిష్టంగా వినియోగించుకోవాలి

**సీఎం రేవంత్ రెడ్డి**

**ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ నుంచి సాధ్యమైనంత మేర ఎత్తిపోతలు చేపట్టాలి**

**పెండింగ్ పరిహారాలు వెంటనే చెల్లించాలి..**

**ముంపు గ్రామాలపై క్షేత్రస్థాయి నివేదిక ఇవ్వాలి**

**హైదరాబాద్, ఆగస్టు 12 (వాయిస్ టుడే న్యూస్):** గోదావరి జలాలను గరిష్ట స్థాయిలో వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి లిఏ. రేవంత్ రెడ్డిలి అధికారులను ఆదేశించారు. ఎల్లంపల్లితో పాటు దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేరకు ఎత్తిపోతలు చేపట్టాలని సూచించారు. ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీలో మంత్రి లిఉత్తమ్ కుమార్ రెడ్డిలితో పాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద నీటి లభ్యత, ఎత్తిపోతలు, పెండింగ్ భూసేకరణ, పరిహారం, పునరావాస అంశాలపై చర్చించారు.



### దేవాదులలో 9 పంపులతో ఎత్తిపోతలు

దేవాదుల ప్రాజెక్టు నుంచి గతంలో ఎన్నడూ లేని విధంగా లి9 పంపులతో ఎత్తిపోతలు చేపట్టామనిలి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశంలో వివరించారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి ఎత్తిపోతలకు సంబంధించి చిన్నచిన్న సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు.

### పెండింగ్ పరిహారాలు వెంటనే చెల్లించాలి

పలు ప్రాజెక్టుల కింద ఒకట్రెండు గ్రామాలు, కొద్దిపాటి వ్యవసాయ భూములకు పరిహారం చెల్లింపు అంశాలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. వాటిని వెంటనే పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. నీటిపారుదల, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ముంపు గ్రామాలు, పరిహారం, పునరావాసానికి సంబంధించిన వాస్తవ పరిస్థితులపై సమగ్ర నివేదికలి రూపొందించాలని సూచించారు. తక్షణ ప్రభావం పడే గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలని సీఎం స్పష్టం చేశారు. అధికారులు ఈ ప్రక్రియను పూర్తి చేస్తే లిబస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టుల్లో నీటిని నింపే అవకాశం ఉంటుందనిలి తెలిపారు.

### గట్టు, గూడెందొడ్డి ప్రాజెక్టులపై అధ్యయనం

గట్టు, గూడెందొడ్డి ఎత్తిపోతల సామర్థ్యం పెంపుపై సమగ్ర అధ్యయనంలి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. గూడెందొడ్డి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు సంబంధించి కన్సల్టెంట్‌ను నియమించాలని సూచించారు.

### NDSA సూచనల మేరకే బ్యారేజీల నిర్వహణ

జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (లిచీణూాలి) సూచనల మేరకే సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయడం లేదని అధికారులు తెలిపారు. చీణూా సూచనలను తప్పనిసరిగా పాటించాలని సీఎం ఆదేశించారు. మేడిగడ్డతో పాటు లిసుందిళ్ల బ్యారేజీలోనూ అనేక లోపాలు ఉన్నట్లు తేలిందనిలి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ అంశంపై చీణూాతో సంప్రదించి తదుపరి చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు.



## సహకార రంగ బలోపేతానికి ఎన్‌సీడీసీ బిల్లు

**భద్రాచలం--విశాఖ రోడ్డు కారిడార్ అభివృద్ధిపై కేంద్రాన్ని ప్రశ్నించిన ఎంపీ**

**ఎన్‌సీడీసీ సవరణ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంపై దృష్టి**

న్యూఢిల్లీ, ఆగస్టు 12 (వాయిస్ టుడే):బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర బుధవారం రాజ్యసభలో సహకార రంగ బలోపేతం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధితో పాటు భద్రాచలం--విశాఖపట్నం రహదారి కారిడార్ అంశాలను ప్రస్తావించారు. నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌సీడీసీ) సవరణ బిల్లు--2026పై చర్చ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ, సహకార ఉద్యమం కేవలం సంస్థాగత వ్యవస్థ కాదని, ఆర్థిక సమ్మిళితం, సమానమైన సంపద సృష్టి,

మిగతా 2లో

# తెలంగాణ యువతకు ఆర్మీ నియామకాలపై ప్రత్యేక శిక్షణ

**జిల్లా కేంద్రాల్లో శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు ఆర్మీ సానుకూలత**

**విపత్తుల సమయంలో తెలంగాణకు మరింత సహకారం అందిస్తామని హామీ**



**హైదరాబాద్, ఆగస్టు 12 (వాయిస్ టుడే న్యూస్):** భారత ఆర్మీ నిర్వహించే వివిధ నియామకాల్లో తెలంగాణ యువతకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఆర్మీ కలిసి పనిచేయాలని నిర్ణయించాయి. ఆర్మీ నియామకాలకు సిద్ధమయ్యే యువతకు ముందస్తు శిక్షణ అందించేందుకు ఎంపిక చేసిన జిల్లా కేంద్రాల్లో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి లిఏ. రేవంత్ రెడ్డిలి కోరారు. ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లిలెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్‌లి పలువురు ఆర్మీ ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డిలి కూడా పాల్గొన్నారు. ఆర్మీ నియామకాల్లో స్థానిక యువతకు పెద్దఎత్తున అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆసక్తి ఉన్న, అనువైన జిల్లా కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సీఎం సూచించారు. దీనికి లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ సానుకూలంగా స్పందించారు. దేశవ్యాప్తంగా నిర్వహించే వివిధ ఆర్మీ రిక్రూట్‌మెంట్లకు



## తెలంగాణకు 11.56 లక్షల ఇళ్లను ఒకేసారి కేటాయించాలి

**కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరిన మంత్రి పొంగులేటి**

**తెలంగాణ పర్యటనకు ఆహ్వానం.. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి**

**న్యూఢిల్లీ, ఆగస్టు 12 (వాయిస్ టుడే న్యూస్):** ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్ (PMAY-G 2.0) కింద తెలంగాణకు లిలి11,56,915 ఇళ్లను ఒకే విడతలో కేటాయించాలనిలి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి లిశివరాజ్ సింగ్ చౌహాన్ను మంత్రి పొంగులేటి కలిసి వినతిపత్రం సమర్పించారు. గతంలో ముఖ్యమంత్రి లిలిఏ. రేవంత్ రెడ్డిలి కేంద్రానికి రాసిన లేఖను ప్రస్తావిస్తూ.. తెలంగాణకు ఇళ్ల కేటాయింపును త్వరితగతిన ప్రకటించాలని కోరారు.

### ఏడాది క్రితమే సర్వే పూర్తి

'ఆవాస్ ప్లస్--2024' యాప్ ద్వారా తెలంగాణవ్యాప్తంగా పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని పొంగులేటి తెలిపారు. ఈ సర్వేలో లి11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలులి గృహ నిర్మాణ సహాయానికి అర్హులుగా గుర్తించినట్లు చెప్పారు.

సూపర్ చెక్‌తో పాటు అనర్హుల తొలగింపు ప్రక్రియ కూడా ఏడాది క్రితమే పూర్తయిందని, అయినప్పటికీ కేంద్రం నుంచి ఇళ్ల లక్ష్యాన్ని కేటాయించడంలో జాప్యం జరుగుతోందని వివరించారు.

గత లి12 సంవత్సరాలుగా తెలంగాణలో పేదల ఇళ్ల నిర్మాణం నిలిచిపోయిన నేపథ్యంలో భారీగా పెండింగ్ డిమాండ్‌లి ఉందని పేర్కొన్న మంత్రి.. అర్హులైన కుటుంబాలందరికీ ఒకే విడతలో ఇళ్లను మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.

### ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సాయం

పేద కుటుంబాలకు సొంత ఇల్లు నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం లిరూ.5 లక్షల ఆర్థిక సహాయంలి అందించాలని చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని పొంగులేటి తెలిపారు. ఈ సహాయం కేంద్ర నిధులు, PMAY-G కింద లభించే సాధారణ రాష్ట్ర వాటాకు అదనంగా

- మిగతా 2వ పేజీలో

## తెలంగాణ వ్యవసాయ విధానాలపై బిహార్ ఆసక్తి



**ఆయిల్‌పామ్ సాగుపై బిహార్ ఫోకస్.. మకానాపై తెలంగాణ ఆసక్తి**

**వ్యవసాయ సాంకేతికత, పంటల వైవిధ్యీకరణపై మంత్రుల చర్చ**

**త్వరలో తెలంగాణకు బిహార్ ప్రతినిధుల బృందం**

మిగతా 2లో

## కక్ష సాధింపు చర్యలతో సిద్దిపేట అభివృద్ధిని కుంటుపరిచారు

**మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే రెట్టింపు వేగంతో అభివృద్ధి చేస్తా: హరీశ్‌రావు**

**డ్రైవర్లు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి.. యోగా, వాకింగ్ చేయాలి**

సిద్దిపేట, ఆగస్టు 12 (వాయిస్ టుడే): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిద్దిపేట అభివృద్ధిపై కక్షగట్టి వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. గతంలో పరుగులు పెట్టిన సిద్దిపేట అభివృద్ధి ప్రస్తుతం కుంటుపడిందని విమర్శించారు. తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిలిచిపోయిన అభివృద్ధి పనులను లిరెట్టింపు వేగంతో పూర్తి చేస్తామనిలి స్పష్టం చేశారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

- మిగతా 2వ పేజీలో



వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
గురువారం 13 ఆగస్టు 2026

# తెలంగాణ వ్యవసాయ విధానాలపై బిహార్ ఆసక్తి

**హైదరాబాద్, ఆగస్టు 12 (వాయిస్ టుడే న్యూస్):** తెలంగాణలో అమలు చేస్తున్న ఆధునిక వ్యవసాయ విధానాలు, రైతు సంక్షేమ కార్యక్రమాలు, సాంకేతిక ఆధారిత వ్యవసాయంపై బిహార్ ప్రభుత్వం ఆసక్తి వ్యక్తం చేసింది. ముఖ్యంగా తెలంగాణలో విస్తరిస్తున్న ఆయిల్‌పామ్ సాగు విధానాలను అధ్యయనం చేసేందుకు త్వరలో అధికారులతో పాటు రైతుల ప్రతినిధి బృందాన్ని తెలంగాణకు పంపుతామని బిహార్ వ్యవసాయశాఖ మంత్రి లివిజయ్ కుమార్ సిన్హాలి తెలిపారు. బుధవారం సచివాలయంలో తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి లితుమ్మల నాగేశ్వరరావులితో బిహార్ మంత్రి విజయ్ కుమార్ సిన్హా సమావేశమయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య వ్యవసాయ రంగంలో పరస్పర సహకారం, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, ఉత్తమ విధానాల అధ్యయనం, పంటల వైవిధ్యీకరణపై ఇరువురు మంత్రులు చర్చించారు. తెలంగాణలో రైతుల కోసం అమలు చేస్తున్న లివాతావరణ హెచ్చరికలు, రైతు నేస్తం, క్రాప్ బుకింగ్, శాటిలైట్ ఆధారిత పంటల పర్యవేక్షణ, యూరియా బుకింగ్ అప్లికేషన్, అగ్రిస్టాక్‌లి వంటి డిజిటల్ కార్యక్రమాలను మంత్రి తుమ్మల వివరించారు. కృత్రిమ మేధ ఆధారిత లి'కృషివాస్'లి వ్యవస్థతో పంటల్లో సమస్యలను ముందుగానే గుర్తించి, అవసరమైన చోట సత్వర చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

### రైతు సంక్షేమానికి రూ.1.50 లక్షల కోట్లు

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తుమ్మల చెప్పారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతుల కోసం సుమారు లిరూ.1.50 లక్షల కోట్లులి ఖర్చు చేసినట్లు తెలిపారు. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ, రైతుభరోసా కింద ఎకరానికి ఏటా రూ.12 వేలు, సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామని వివరించారు.

తెలంగాణలో వరి, పత్తితో పాటు మొక్కజొన్న, కందులు, సోయాబీన్, మామిడి, ఎర్ర మిరప, పసుపు, ఆయిల్‌పామ్ వంటి పంటల సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.

### ఆయిల్‌పామ్‌పై బిహార్ ఆసక్తి

2025--26లో తెలంగాణలో లి3.11 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగులి జరుగుతోందని తుమ్మల తెలిపారు. 74 వేల మెట్రిక్ టన్నుల క్రూడ్ పామ్ ఆయిల్ ఉత్పత్తితో 20.01 శాతం ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియో సాధించినట్లు వివరించారు.

ఆయిల్‌పామ్ నర్సరీలు, ప్రాసెసింగ్ మిల్లులు, మైక్రో ఇరిగేషన్ తదితర మౌలిక సదుపాయాలపై బిహార్ మంత్రి వివరాలు తెలుసుకున్నారు. బిహార్‌లోనూ ఆయిల్‌పామ్ సాగును అమలు చేసే అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు. బిహార్ బృందం తెలంగాణలో ఆయిల్‌పామ్ తోటలు, నర్సరీలు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఆధునిక సాగు పద్ధతులను ప్రత్యక్షంగా పరిశీలించేలా ఏర్పాట్లు చేస్తామని తుమ్మల చెప్పారు.

### మకానాపై తెలంగాణ ఆసక్తి

బిహార్‌లో మకానా సాగు, ఉత్పత్తి, విలువ జోడింపు, మార్కెటింగ్ విధానాలపై మంత్రి తుమ్మల ఆసక్తి వ్యక్తం చేశారు. దర్భంగా, మధుబని, సీతామర్హి ప్రాంతాల్లో మకానా క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నట్లు బిహార్ ప్రతినిధులు తెలిపారు. మకానా ఉత్పత్తి, పరిశోధన, విలువ జోడింపు, మార్కెటింగ్, అంతర్జాతీయ అవకాశాల కోసం మకానా బోర్డు ఏర్పాటు చేసినట్లు వివరించారు. గత పదేళ్లలో మకానా సాగు విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకత 2.5 రెట్లకు పైగా పెరిగినట్లు తెలిపారు. మకానా సాగు, ప్రాసెసింగ్, విలువ జోడింపు, మార్కెటింగ్ విధానాలను అధ్యయనం చేసేందుకు తెలంగాణ నుంచి ప్రతినిధి బృందాన్ని బిహార్‌కు పంపుతామని తుమ్మల వెల్లడించారు.

### చచచ రెండు రాష్ట్రాల మధ్య వ్యవసాయ సహకారం

బిహార్‌లో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, నాణ్యమైన నాటుసామగ్రి, మైక్రో ఇరిగేషన్, ప్రాసెసింగ్ తదితర అంశాల్లో తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తుందని తుమ్మల స్పష్టం చేశారు.

రెండు రాష్ట్రాల వ్యవసాయ అనుభవాలు, సాంకేతిక పరిజ్ఞానం, పంటల వైవిధ్యీకరణ విధానాలను పరస్పరం పంచుకోవడం ద్వారా రైతుల ఆదాయం, ఉత్పాదకత, మార్కెట్ అవకాశాలను పెంచవచ్చని ఇరువురు మంత్రులు అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ యువతకు ఆర్మీ నియామకాలపై ప్రత్యేక శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)

ఖందుగానే తెలంగాణలోని ఆయా జిల్లా కేంద్రాల్లో యువతకు శిక్షణ అందించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. దీంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల యువతకు ఆర్మీ నియామకాలపై అవగాహనతో పాటు శారీరక, ఇతర అర్హత పరీక్షలకు సిద్ధమయ్యే అవకాశం లభించనుంది.

### విపత్తుల సమయంలో ఆర్మీ మరింత చురుగ్గా

దేశంలో విపత్తుల సమయంలో ఆర్మీ అందిస్తున్న సేవలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. తెలంగాణలో వరదలు, ఇతర విపత్తులు సంభవించినప్పుడు లిరెస్క్యూ ఆపరేషన్లు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస చర్యల్లోలి ఆర్మీ యంత్రాంగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. తెలంగాణలో విపత్తు పరిస్థితుల్లో ప్రత్యేకంగా చొరవ తీసుకునేలా స్థానిక ఆర్మీ అధికారులను ఆదేశిస్తామని లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ హామీ ఇచ్చారు.

### మూసీ ప్రాజెక్టుపై ఆర్మీ ప్రశంసలు

కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు చారిత్రక హైదరాబాద్ నగరానికి పూర్వవైభవాన్ని తీసుకురావాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లిమూసీ పునరుజ్జీవన ప్రాజెక్టునులి లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ అభినందించారు. హైదరాబాద్ నగరాన్ని రక్షించేందుకు మూసీ నది ప్రక్షాళన అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ లిమేజర్ జనరల్ ఎన్. శ్రీనివాస్ రావులితో పాటు పలువురు ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణకు 11.56 లక్షల ఇళ్లను ఒకేసారి కేటాయించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందని చెప్పారు. ఇందుకోసం అవసరమైన నిధులను రాష్ట్ర బడ్జెట్‌లో ఇప్పటికే కేటాయించినట్లు వెల్లడించారు.

### తెలంగాణ పర్యటనకు కేంద్ర మంత్రికి ఆహ్వానం

కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను మంత్రి పొంగులేటి తెలంగాణ పర్యటనకు ఆహ్వానించారు. కేంద్ర మంత్రి స్వయంగా రాష్ట్రానికి వచ్చి PMAY-G 2.0 కింద తెలంగాణకు ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తేలి, రాష్ట్రంలోని గ్రామీణ పేదలకు ఎంతో భరోసా కలుగుతుందని, అది చారిత్రాత్మక సందర్భంగా నిలుస్తుందని అన్నారు. పొంగులేటి ఆహ్వానానికి కేంద్ర మంత్రి లిసానుకూలంగా స్పందించి తెలంగాణ పర్యటనకు అంగీకరించారు. ఈ సమావేశంలో ఎంపీలు లిడా. మల్లు రవి, వేమ్ నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, సురేష్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ లిలివీ.పీ. గౌతమ్‌లి తదితరులు పాల్గొన్నారు.

# సహకార రంగ బలోపేతానికి ఎన్‌సీడీసీ బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

గ్రామీణ వ్యాపారాభివృద్ధి, ఉపాధి కల్పనకు కీలక సాధనం అని అన్నారు. రాజ్యసభ ఈ బిల్లును ఆమోదించినట్లు తాజా నివేదికలు కూడా వెల్లడిస్తున్నాయి

బీఆర్ఎస్ తరఫున, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణలో సహకార రంగానికి ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు.

రైతులు, పాడి రైతులు, మత్స్యకారులు, చేనేత కార్మికులు, మహిళా స్వయం సహాయక సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు సహకార వ్యవస్థ ద్వారా రుణాలు, మార్కెటింగ్, విలువ జోడింపు వంటి ప్రయోజనాలు అందుతున్నాయని చెప్పారు.

తెలంగాణలోని 33 జిల్లాల్లో సుమారు 900 సహకార సంఘాల ద్వారా రైతులు, గ్రామీణ ప్రజలకు రుణాలు, ఇతర సహాయాన్ని అందించినట్లు సభ దృష్టికి తీసుకువచ్చారు.

చేనేత, మత్స్య, పాడి రంగాలకు ప్రోత్సాహం

చేనేత కార్మికులకు భూమి, పరికరాలు, ఉత్పత్తి కేంద్రాలు, మార్కెట్ ఆర్డర్లు కల్పించాలని కేంద్రాన్ని కోరారు. మత్స్యకారులకు అవసరమైన వనరులు, పాడి రైతులకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా గ్రామీణ కుటుంబాల ఆదాయాన్ని పెంచవచ్చన్నారు.

గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధితో పాటు స్వయం ఉపాధి కోసం రుణాలు, ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. రైతులకు వివిధ రాష్ట్రాల్లో వ్యవసాయ, పాడి ఉత్పత్తులకు ఉన్న డిమాండ్, ధరలు, విక్రయ అవకాశాలపై సమగ్ర సమాచారం అందించాలని కోరారు.

బ్యాంకింగ్ వ్యవస్థతో పాటు ప్రాథమిక సహకార సంఘాలను మరింత సమర్థవంతంగా వినియోగిస్తే రైతులకు రుణాలు, మార్కెట్, సాంకేతిక సహాయం అందించవచ్చని రవిచంద్ర పేర్కొన్నారు.

### భద్రాచలం--విశాఖ రహదారి కారిడార్‌పై ప్రశ్న

ఇదే సమయంలో భద్రాచలం--విశాఖపట్నం రోడ్డు కారిడార్ అభివృద్ధికి కేంద్రం తీసుకుంటున్న చర్యలను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో ప్రశ్నించారు.

కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సమాధానమిస్తూ.. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా ప్రకటించి అభివృద్ధి చేయాలంటూ ప్రతిపాదనలు అందుతున్నాయని తెలిపారు. జాతీయ రహదారుల ఎంపికలో అనుసంధానత అవసరం, ట్రాఫిక్ సాంద్రత, గిరిజన ప్రాంతాలు, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలు, ఇతర అంశాలతో పాటు లిపీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్‌తో సమన్వయంలి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని మంత్రి వివరించారు.

### రూ.3,881 కోట్లకు పైగా ప్రాజెక్టులు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో రహదారి అనుసంధాన పథకం కింద రూ.2,170 కోట్లు, గిరిజన ఉప ప్రణాళిక కింద రూ.1,711 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులు మంజూరు చేసినట్లు గడ్కరీ తెలిపారు.

### భద్రాచలం నుంచి విశాఖకు అనుసంధానం

భద్రాచలం నుంచి చింతూరు వరకు చీఎ-30 ద్వారా అనుసంధానం ఉందని తెలిపారు. ఈ మార్గాన్ని ఇప్పటికే రెండు లేన్లుగా అభివృద్ధి చేసినట్లు చెప్పారు.

చింతూరు నుంచి సీలేరు--చింతపల్లి--నర్సీపట్నం--తాళ్లపాలెం మీదుగా రాష్ట్ర రహదారి ద్వారా చీఎ-16కు అనుసంధానంఅవుతుందని వివరించారు. చీఎ-16ను ఇప్పటికే ఆరు లేన్లుగా అభివృద్ధి చేశామని, అది విశాఖపట్నం మీదుగా సాగుతుందని గడ్కరీ తెలిపారు.

సహకార రంగ బలోపేతం, రైతులు--గ్రామీణ యువతకు ఆర్థిక అవకాశాలు కల్పించడం నుంచి తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ మధ్య రహదారి అనుసంధానాన్ని మెరుగుపరచడం వరకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో రెండు కీలక అంశాలను ప్రస్తావించారు.



# కాంగ్రెస్ హత్య రాజకీయాలు చేస్తోంది: కేటీఆర్

## వెంగళ వెంకటేశం కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం

**హత్య వెనుక అసలు సూత్రధారులను బయటకు తీయాలి**

**కుమార్తె విద్య, భవిష్యత్ బాధ్యత నాదే: కేటీఆర్**

సిరిసిల్ల, ఆగస్టు 11 (వాయిస్ టుడే): సిరిసిల్ల పట్టణంలోని బీవై నగర్‌కు చెందిన నేత కార్మికుడు లివెంగళ వెంకటేశంలి కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే లికేటీఆర్‌లి పరామర్శించారు. వెంకటేశం మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆయన.. భార్య, తల్లి, కుమార్తెను ఓదార్చారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, న్యాయం జరిగే వరకు బాధిత కుటుంబం వెంటే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వెంకటేశం మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు జరిపి, ఘటన వెనుక అసలు కారణాలు, బాధ్యులు, సూత్రధారులు ఎవరైనా వారిని వెలుగులోకి తీసుకురావాలని పోలీసులను డిమాండ్ చేశారు. లికాంగ్రెస్ హత్య రాజకీయాలకు పాల్పడుతోందనిలి ఆరోపించారు.

రాజకీయంగా తమను ఎదుర్కోవాలంటే ఎన్నికల్లో పోటీ చేయాలని, విమర్శలు చేయవచ్చని, కేసులు పెట్టవచ్చని అన్నారు. కానీ సామాన్య ప్రజలను రాజకీయాలకు బలిపశువులుగా మార్చడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని కేటీఆర్ పేర్కొన్నారు.

### చిన్న పాత్రధారులు కాదు.. అసలు సూత్రధారులు ఎవరో తేల్చాలి

వెంకటేశం మృతి ఘటనలో కొంతమంది కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసినప్పటికీ, వారు కేవలం పాత్రధారులు మాత్రమేనని కేటీఆర్ అన్నారు. లిఅసలు సూత్రధారులు ఎవరన్నది దర్యాప్తులో తేల్చాలనిలి డిమాండ్ చేశారు. ఈ ఘటనలో ఐదుగురిని అరెస్టు చేసినట్లు చెబుతున్నప్పటికీ, వారిలో ఇద్దరినే రిమాండ్‌కు పంపించి, మరో ముగ్గురికి స్టేషన్ బెయిల్ ఇవ్వడంపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. పోలీసుల దర్యాప్తు పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులపై ఒత్తిళ్లు ఉంటే వాటి మూలాలను కూడా వెలికితీయాలని అన్నారు.

### బాధిత కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇస్తాం

వెంకటేశం కుటుంబం ప్రస్తుతం ఇబ్బందికర పరిస్థితుల్లో నివసిస్తోందని కేటీఆర్ తెలిపారు. కొత్త ఇల్లు కోసం కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులను ఆశ్రయించినా నెలల తరబడి తిప్పించుకున్నారని తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. ఈ అంశంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడినట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయలేని పరిస్థితి ఉంటే లిబీఆర్ఎస్ పార్టీ తరఫునే కొత్త ఇల్లు నిర్మించి ఇస్తామనిలి కేటీఆర్ ప్రకటించారు.

### కుమార్తె విద్య, భవిష్యత్ బాధ్యత నాదే

వెంకటేశం కుమార్తె 11 ఏళ్ల వయసులో ఐదో తరగతి చదువుతోందని కేటీఆర్ తెలిపారు. బాలిక పేరుపై లిరూ.3 లక్షలు డిపాజిట్‌లి చేసినట్లు వెల్లడించారు. ఆమె మేజర్ అయిన తర్వాత ఆ మొత్తం అందుబాటులోకి వచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పదో తరగతి వరకు బాలిక విద్యకు సంబంధించిన ఫీజులు, ఇతర ఖర్చుల బాధ్యతను తాను వ్యక్తిగతంగా తీసుకుంటానని తెలిపారు. పదో తరగతి తర్వాత ఆమె ఏం చదువుకోవాలనుకున్నా, ఆ చదువును కొనసాగించే బాధ్యత కూడా తనదేనని కేటీఆర్ హామీ ఇచ్చారు. కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయాన్ని కూడా బీఆర్ఎస్ పార్టీ తరఫున అందించినట్లు తెలిపారు.

### రాజకీయాలకు అతీతంగా దర్యాప్తు చేయాలి

వెంకటేశం ఘటనను రాజకీయ కోణంలో కాకుండా ఒక కుటుంబానికి జరిగిన అన్యాయంగా పరిగణించి దర్యాప్తు చేయాలని కేటీఆర్ పోలీసులను కోరారు. వెంకటేశం మృతిని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందన్న ఆరోపణలను కూడా ఆయన ప్రస్తావించారు. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. "ఈ నేరం వెనుక ఎవరు ఉన్నారు? కుట్ర చేసింది ఎవరు? నేరానికి పాల్పడింది ఎవరు? అన్న విషయాలను పూర్తిగా బయటకు తీసుకురావాలి. వెంకటేశం కుటుంబానికి న్యాయం జరిగే వరకు వారిని ఒంటరిగా వదిలిపెట్టం"లి అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఆగస్టు 14న పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

నిబంధనలకు అనుగుణంగా రూపొందించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్ల చైర్మన్లకు వారి హోదాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని, అవసరమైన చోట ప్రత్యేక డయాస్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పకడ్బందీ రూట్‌మ్యాప్‌లను సిద్ధం చేయాలని ఆదేశించారు.

### పూలే దంపతుల ఆశయాలను ఆచరణలోకి తీసుకురావాలి

బీసీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హనుమంతరావు మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల స్ఫూర్తితో కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పూలే పేరుతో ప్రగతి భవన్‌కు పేరు మార్చడం, పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ చేపట్టడం వంటి చర్యలను ఆయన అభినందించారు. విద్యకు జ్యోతిబా పూలే ఇచ్చిన ప్రాధాన్యతను, మహిళల విద్య కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషిని గుర్తుచేస్తూ వారి ఆశయాలను ఆచరణలోకి తీసుకురావాలని అన్నారు.

### సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ.. నెక్లెస్ రోడ్డులో నిర్వహించనున్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు, ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. కార్యక్రమ వేదికను పరిశీలించి ఏర్పాట్ల పురోగతిని సమీక్షించినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. బీసీ కుల సంఘాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని కోరారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బాల మాయాదేవి మాట్లాడుతూ.. మంత్రి సూచనలకు అనుగుణంగా విగ్రహావిష్కరణ ఏర్పాట్లను పకడ్బందీగా చేపడుతున్నట్లు తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను సమావేశంలో వివరించారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకరయ్య కూడా సమావేశంలో పాల్గొని కార్యక్రమ ఏర్పాట్లకు తన సహకారాన్ని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ బీసీ సంక్షేమ కార్పొరేషన్ల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, బీసీ కుల సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు చర్యలతో సిద్దిపేట అభివృద్ధిని కుంటుపరిచారు

(మొదటి పేజీ తరువాయి)

లైట్ మోటార్ వెహికల్స్ అసోసియేషన్ సభ్యులకు హరీశ్‌రావు ఇన్సూరెన్స్ బాండ్లను పంపిణీ చేశారు. డ్రైవర్ల ఆరోగ్యం, వారి కుటుంబాల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎల్‌ఎంవీ అసోసియేషన్ సభ్యులందరికీ జీవిత బీమా చేయించినట్లు తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు డ్రైవర్ల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండాలన్న ఉద్దేశంతో ఈ బీమా సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. ఇన్సూరెన్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తానని, భవిష్యత్తులోనూ ఈ బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటానని హామీ ఇచ్చారు.

### 'సిద్దిపేటలో వ్యాపారాలు తగ్గిపోయాయి'

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సిద్దిపేటలో రియల్ ఎస్టేట్ రంగం మందగించిందని హరీశ్‌రావు అన్నారు. వ్యాపారాలు తగ్గిపోయాయని, ఎక్కడ చూసినా 'టు-లెట్' బోర్డులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. గతంలో కార్లు, డీసీఎంలకు నెలకు 15 వరకు గిరాకీలు వచ్చేవని, ప్రస్తుతం ఆరేడు గిరాకీలు కూడా దొరకడం కష్టంగా మారిందని అన్నారు. దీంతో డ్రైవర్లతో పాటు అనేక వర్గాల ప్రజల జీవనోపాధిపై ప్రభావం పడిందని తెలిపారు.

### 'ఎక్కడ చూసినా రోడ్లపై గుంతలే'

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిద్దిపేటలో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చామని హరీశ్‌రావు పేర్కొన్నారు. గత పదేళ్ల పాలనలో రోడ్లపై గుంతలు కనిపించేవి కాదని, ప్రస్తుతం ఎక్కడ చూసినా గుంతలే దర్శనమిస్తున్నాయని విమర్శించారు. పాత బస్‌స్టాండ్‌ను ఆధునీకీకరించి పూర్తి చేశామని, అయితే ప్రస్తుతం పలు కీలక అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయాయని ఆరోపించారు.

### 'ప్రధాన ప్రాజెక్టులు నిలిచిపోయాయి'

సిద్దిపేటలోని లి1,000 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కాలేజీ, శిల్పారామం, రైల్వే బ్రిడ్జి, టూరిజం ప్రాజెక్టులి తదితర పనులు నిలిచిపోయాయని హరీశ్‌రావు అన్నారు. మూడేళ్లుగా పనులు ముందుకు సాగకపోవడంతో నిర్మాణాలు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయని విమర్శించారు. సిద్దిపేటలో అన్ని రకాల విద్యా అవకాశాలు ఉండాలనే లక్ష్యంతో ఎంబీబీఎస్, అగ్రికల్చర్, వెటర్నరీ కాలేజీలను తీసుకొచ్చామని తెలిపారు.




# సమాఖ్య- 2026కు ఢిల్లీలో శ్రీకారం

## ఢిల్లీలో కాపుల ఐక్యతకు కీలక భేటీ

**ఉద్యోగార్థులుగా కాదు..**

**ఉద్యోగదాతలుగా ఎదగాలి: కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి**

**సమాఖ్య-2026 పోస్టర్ ఆవిష్కరణ..**

**నాలుగు రాష్ట్రాల ప్రతినిధుల హాజరు**

**రాజకీయాలకు అతీతంగా ఐక్యత..**

**యువత సాధికారత, ఆర్థిక స్వావలంబనపై దృష్టి**




(న్యూఢిల్లీ, ఆగస్టు 12: వాయిస్ టుడే)

కాపు సామాజిక వర్గం ఐక్యత, యువత సాధికారత, పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సాహం, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా దేశ రాజధాని ఢిల్లీలో కీలక సమావేశం జరిగింది. సమాఖ్య--2026 పేరుతో నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి, ఉత్తరప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పంకజ్ చౌదరి ఆవిష్కరించారు. నాలుగు రాష్ట్రాలకు చెందిన కాపు ప్రతినిధులు, ఎంపీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి పంకజ్ చౌదరితో పాటు ఎంపీలు డాక్టర్ కె. లక్ష్మణ్, సానా సతీష్, వద్ది రాజు రవిచంద్ర, బాలశౌరి, ఉదయ్ శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు, పల్లం రాజు, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, తీన్మార్ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి: పంకజ్ చౌదరి

సమాఖ్య ప్రతి ఒక్కరి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తాను సాధారణ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, పార్టీ అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తూ ముందుకు సాగానని తెలిపారు. ఏడు సార్లు ఎంపీగా ఎన్నికై ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

యువత ఉద్యోగాల కోసం ఎదురుచూసే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. స్వశక్తితో ఎదగడంతో పాటు పెట్టుబడులు, వ్యాపార అవకాశాలు, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ఓబీసీ వర్గాల్లో ఆర్థిక స్వావలంబన పెరగాలని, ప్రపంచ స్థాయి పోటీని ఎదుర్కొనే సామర్థ్యాన్ని యువత పెంపొందించుకోవాలని అన్నారు. "మేము సాధించగలం" అనే విశ్వాసం యువతలో పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

### ప్రైవేట్ రంగం బలోపేతం కావాలి: హనుమంతరావు

ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదని కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు అన్నారు. అందువల్ల ప్రైవేట్ రంగాన్ని బలోపేతం చేసి పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టించాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని, విదేశీ కంపెనీలను కూడా రాష్ట్రానికి ఆహ్వానిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కంపెనీలు ఏర్పాటు చేసే సంస్థలు స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు.

పేదరికంలో ఉన్న వ్యక్తిని ఆర్థికంగా పైకి తీసుకురావడమే నిజమైన సామాజిక న్యాయమని హనుమంతరావు పేర్కొన్నారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి కాపు యువతకు అవకాశాలు కల్పించేందుకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు.

### యువత సాధికారతే లక్ష్యం: కే.లక్ష్మణ్

ఢిల్లీలో వివిధ రాష్ట్రాలకు చెందిన కాపు ప్రతినిధులు ఒకే వేదికపైకి రావడం శుభపరిణామమని బీజేపీ ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన వారు దేశ, విదేశాల్లో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్నారని చెప్పారు. వారి ప్రతిభను సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూసే పరిస్థితి నుంచి బయటపడి ఉద్యోగాలు సృష్టించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సూచించారు. సంపద సృష్టి కేవలం వ్యక్తిగత ప్రయోజనాలకు పరిమితం కాకుండా సమాజం, దేశ అభివృద్ధికి ఉపయోగపడాలని అన్నారు. యువతకు మెంటర్‌షిప్, నైపుణ్య శిక్షణ, పెట్టుబడులు, మార్కెట్ అవకాశాలు అందించే దిశగా సమాఖ్య పనిచేయాలని సూచించారు. అక్టోబర్‌లో సమాఖ్య--2026ను భారీ స్థాయిలో ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలిపారు.

### భయపడొద్దు.. పోరాడాలి: వద్ది రాజు

కాపు యువత ఎలాంటి పరిస్థితుల్లోనూ నిరుత్సాహపడకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని బీఆర్ఎస్ ఎంపీ వద్ది రాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. "భయపడొద్దు.. పోరాడాలి" అని యువతకు స్పష్టమైన సందేశం ఇచ్చారు.

### నాన్నను గుర్తుచేసుకున్న వద్ది రాజు

తన తండ్రిని గుర్తుచేసుకున్న వద్ది రాజు.. జీవితంలో ఎదురయ్యే అవరోధాలను అధిగమిస్తూ ముందుకు సాగాలని తన తండ్రి తనకు స్ఫూర్తినిచ్చారని తెలిపారు. ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా.. ఇతరులకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలన్నదే తన తండ్రి ఆకాంక్ష అని పేర్కొన్నారు. యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలంటే కేవలం వ్యక్తిగత ప్రతిభతో పాటు బ్యాంకు రుణాలు, పెట్టుబడులు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, మార్కెట్ అనుసంధానం అవసరమని అన్నారు. యువతలోని ప్రతిభను వ్యాపార అవకాశాలుగా మలిచేందుకు సమాఖ్య వంటి వేదికలు చొరవ తీసుకోవాలని సూచించారు.

### ప్రపంచవ్యాప్తంగా ఉన్న కాపు సమాజాన్ని అనుసంధానం చేయాలి: రజినీకాంత్ సంగాని

GMA USA ఫౌండింగ్ మెంబర్ రజినీకాంత్ సంగాని మాట్లాడుతూ.. కాపు సమాజ అభివృద్ధి కోసం దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న కాపు కుటుంబాలు, నిపుణులు, పారిశ్రామికవేత్తలు, యువతను ఒకే వేదికపైకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. విదేశాల్లో స్థిరపడిన కాపు సమాజానికి చెందిన అనేక మంది వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగారని, వారి అనుభవం, నైపుణ్యం, పెట్టుబడులు, అంతర్జాతీయ పరిచయాలను స్వదేశంలోని యువత అభివృద్ధికి అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

విదేశాల్లో ఉన్న విజయవంతమైన కాపు పారిశ్రామికవేత్తలకు, స్వదేశంలో వ్యాపారం ప్రారంభించాలనుకునే యువతకు మధ్య బలమైన నెట్‌వర్క్ ఏర్పాటు కావాలని ఆయన సూచించారు. పెట్టుబడులు, టెక్నాలజీ, మెంటర్‌షిప్, గ్లోబల్ మార్కెట్ అవకాశాలను యువతకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా కొత్త తరం పారిశ్రామికవేత్తలను తయారు చేయవచ్చన్నారు. సామాజిక ఐక్యత కేవలం సమావేశాలు, కార్యక్రమాలకే పరిమితం కాకుండా విద్య, ఉపాధి, వ్యాపారం, పెట్టుబడులు, ఆర్థిక స్వావలంబన వంటి అంశాల్లో ఆచరణాత్మక ఫలితాలు సాధించే దిశగా ఉండాలని రజినీకాంత్ సంగాని పేర్కొన్నారు.

### కాపు యువతకు కొత్త ఆర్థిక దిశ

సమాఖ్య--2026 ద్వారా కేవలం సామాజిక సమావేశాలకు పరిమితం కాకుండా ఉద్యోగం--ఉపాధి--పెట్టుబడి--పారిశ్రామికాభివృద్ధిపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందని సమావేశంలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్, స్టార్టప్ మార్గదర్శకత్వం, మీసేవీజులకు ఆర్థిక సహాయం, బ్యాంకు రుణాలపై అవగాహన, మెంటర్‌షిప్ నెట్‌వర్క్, దేశ--విదేశీ ఉద్యోగ అవకాశాలపై సమాచారం, పారిశ్రామికవేత్తలతో యువతకు అనుసంధానం, విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ వంటి కార్యక్రమాలను రూపొందించాలని ప్రతినిధులు సూచించారు.

### మహిళల సాధికారతకు ప్రాధాన్యం

సమాజ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాల్సిన అవసరంపైనా సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిసింది. మహిళా పారిశ్రామికవేత్తలు, స్వయం ఉపాధి, నైపుణ్య శిక్షణ, విద్య, నాయకత్వ అవకాశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.




### రాజకీయాలకు అతీతంగా సమాఖ్య

వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఒకే వేదికపైకి రావడం సమావేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాపు సమాజ అభివృద్ధి రాజకీయ పార్టీలకు అతీతంగా జరగాలనే అభిప్రాయం వ్యక్తమైంది. రాజకీయంగా ఎవరికి వారు తమ పార్టీల్లో కొనసాగుతూనే, సామాజిక, ఆర్థిక, విద్యా అంశాల్లో ఉమ్మడి వేదికగా పనిచేయడం ద్వారా యువతకు మరిన్ని అవకాశాలు కల్పించవచ్చని ప్రతినిధులు పేర్కొన్నారు.








### వసుంధర బిల్డ్‌ఎక్స్ సహకారంతో ఏర్పాట్లు

వసుంధర బిల్డ్‌ఎక్స్ సహకారంతో నిర్వహిస్తున్న లి"సమాఖ్య--2026 -- గ్లోబల్ బిజినెస్ మీట్"కు రత్నం, నర్సింహ రావు . పీవీ రావు, పోతిరెడ్డి రమేష్ నాయుడు , పోతిరెడ్డి సందీప్ తదితర నిర్వాహకులు, సభ్యులు సమన్వయంతో ఏర్పాట్లు ఘనంగా చేశారు.

కాపు సమాజంలోని వివిధ వర్గాలను ఒకే వేదికపైకి తీసుకురావడంతో పాటు, కార్యక్రమాన్ని వ్యాపారం, పెట్టుబడులు, ఉపాధి, పారిశ్రామిక అవకాశాలకు ఉపయోగపడే గ్లోబల్ వేదికగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

### దేశవ్యాప్తంగా కాపు ప్రతినిధులకు ఒకే వేదిక

తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న కాపు ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, ఉద్యోగులు, యువతను ఒకే వేదికపైకి తీసుకురావడమే సమాఖ్య లక్ష్యంగా ఉండాలని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది.

సమాజంలోని సంపన్న వర్గాలు వెనుకబడిన కుటుంబాలకు విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పించేలా "సక్సెస్ నుంచి సోషల్ ఇంపాక్ట్" దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు.

### అక్టోబర్‌లో భారీ స్థాయిలో సమాఖ్య-2026

ఢిల్లీలో జరిగిన ఈ సమావేశంతో సమాఖ్య--2026కు సంబంధించిన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. అక్టోబర్‌లో భారీ స్థాయిలో ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. కాపు సమాజంలో ఐక్యతను పెంచడం మాత్రమే కాకుండా యువతకు ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు, పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన కల్పించే దీర్ఘకాలిక కార్యాచరణే సమాఖ్యకు అసలు పరీక్షగా మారనుంది.

ఐక్యత నుంచి ఆర్థిక శక్తి..

ఆర్థిక శక్తి నుంచి సాధికారత..

సాధికారత నుంచి సామాజిక అభివృద్ధి.

అనే లక్ష్యంతో సమాఖ్య--2026 ముందుకు సాగాలని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు ఆకాంక్షించారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక



# నిజామాబాద్ రైల్వే బైపాస్ అలైన్‌మెంట్‌ను పునఃపరిశీలించాలి

## ప్రజలకు గరిష్ఠ ప్రయోజనం చేకూరే ప్రత్యామ్నాయ మార్గాన్ని పరిశీలించాలి: ఎంపీ వద్దిరాజు



న్యూఢిల్లీ, ఆగస్టు 12 (వాయిస్ టుడే): నిజామాబాద్ పట్టణం వెలుపల ప్రతిపాదించిన రైల్వే బైపాస్ లైన్ అలైన్‌మెంట్‌ను పునఃపరిశీలించి, ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరే ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంపిక చేయాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యుడు లివద్దిరాజు రవిచంద్రలి కేంద్ర రైల్వే మంత్రి లిఅశ్వినీ వైష్ణవ్‌లిను కోరారు. ఢిల్లీలో బుధవారం సాయంత్రం రైల్వే మంత్రిని కలిసిన ఎంపీ రవిచంద్ర.. నిజామాబాద్ రూరల్ మండలంలోని లిగుప్తాన్‌పల్లి, పాంగ్రాలి గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రతిపాదిత రైల్వే లైన్ కారణంగా భూములు, నివాస ప్రాంతాలపై పడే ప్రభావాన్ని వివరించారు.

### ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలి

ప్రస్తుత అలైన్‌మెంట్ వల్ల ప్రభావితమయ్యే భూ యజమానులు, స్థానిక నివాసితుల తరఫున బీఆర్ఎస్ నాయకులు లిమహేష్ బిగాల, అశోక్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు లిలిఅంజలి శంకర్‌లి తదితరులు రైల్వే మంత్రికి వినతిపత్రాలు సమర్పించారు. రాజ్యసభలో బీఆర్ఎస్ మాజీ నేత లికే.ఆర్. సురేష్‌రెడ్డిలి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రాసిన లేఖలను కూడా మంత్రికి అందజేశారు.

ప్రస్తుత అలైన్‌మెంట్‌కు బదులుగా లిఆర్మూర్--మామిడిపల్లి స్టేషన్ నుంచి డిచ్‌పల్లి వరకు రైల్వే మార్గాన్ని అనుసంధానించడంలి లేదా సుభాష్ ట్రాక్ గార్డెన్స్ ప్రాంతం నుంచి డిచ్‌పల్లి వరకు ప్రత్యామ్నాయ మార్గాన్ని పరిశీలించాలని వారు కోరారు.

### 20కి పైగా గ్రామాలకు ప్రయోజనం

ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేస్తే మరిన్ని గ్రామాలకు రైల్వే కనెక్టివిటీ మెరుగుపడటంతో పాటు, ప్రతిపాదిత లిజక్రాన్‌పల్లి విమానాశ్రయానికి రైలు అనుసంధానంలి కూడా మెరుగుపడుతుందని ఎంపీ రవిచంద్ర వివరించారు.

అదేవిధంగా జాతీయ రహదారి కారిడార్ వెంబడి వ్యాపార కార్యకలాపాలు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు కూడా ఈ మార్గం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

### బైపాస్ లైన్ అవసరంపై పునరాలోచన

2024 నవంబర్ 14నలి నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రస్తుత అలైన్‌మెంట్‌ను మార్చాలని స్థానికులు కోరిన విషయాన్ని ఎంపీ రవిచంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్, సికింద్రాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ వైపు ఇప్పటికే అభివృద్ధి చెందుతున్న రైల్వే కనెక్టివిటీని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత బైపాస్ అలైన్‌మెంట్ వల్ల కలిగే ప్రజా ప్రయోజనాలను మరోసారి సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. నిజామాబాద్ వద్ద గూడ్స్ రైళ్ల రాకపోకలను లిజంకంపేట్ జంక్షన్‌లి వైపు మళ్లించిన నేపథ్యంలో ప్రతిపాదిత బైపాస్ లైన్ ద్వారా సాధించాల్సిన కార్యాచరణ ప్రయోజనం కూడా తగ్గిందని వినతిపత్రంలో పేర్కొన్నారు.

### జక్రాన్‌పల్లి విమానాశ్రయానికి మెరుగైన కనెక్టివిటీ

ఆర్మూర్ నుంచి డిచ్‌పల్లి వరకు రైల్వే మార్గాన్ని అనుసంధానిస్తే 20కి పైగా గ్రామాలకు ప్రయోజనంలి చేకూరుతుందని ఎంపీ తెలిపారు. దీంతో ప్రతిపాదిత జక్రాన్‌పల్లి విమానాశ్రయానికి కూడా మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ప్రస్తుత బైపాస్ అలైన్‌మెంట్‌ను ఉపసంహరించి, ఆర్మూర్--డిచ్‌పల్లి ప్రత్యామ్నాయ రైల్వే కనెక్టివిటీ తో పాటు ప్రజలకు గరిష్ఠ ప్రయోజనం చేకూర్చే ఇతర అనువైన మార్గాలను కూడా పరిశీలించాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. ప్రజా ప్రయోజనాలు, భవిష్యత్ రవాణా అవసరాలు, విమానాశ్రయ కనెక్టివిటీని దృష్టిలో ఉంచుకుని రైల్వే బైపాస్ మార్గంపై సమగ్ర పునఃపరిశీలన జరగాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కాపుబిడ్డ కవి గంగుల సాయిరెడ్డి పరిశోధన వ్యాసాల సంకలనం ఘనంగా ఆవిష్కరణ

## రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డా. జిల్లెల చిన్నారెడ్డితో భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగాళ్ళ పల్లి శ్రీవాణి రవికుమార్



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో…వాయిస్ టుడే ప్రతినిధి ):– భువనగిరి తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో,కాపుబిడ్డ' కవి గంగుల సాయిరెడ్డి స్మారక సాహిత్య సమితి సహకారంతో "పరిశోధన వ్యాసాల సంకలనం" ఆవిష్కరణ సభ బుధవారం భువనగిరి రామకృష్ణాపురంలోని అమేయ కృష్ణ కళా సెంటర్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ మరియు గౌ. ముఖ్యమంత్రి ప్రజావాణి ఇంచార్జ్ డా. జిల్లెల చిన్నారెడ్డి.. ముఖ్య అతిథి గ్రంథ ఆవిష్కర్తగా, భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ, 'కాపుబిడ్డ' కవి గంగుల సాయిరెడ్డి గారి సాహిత్యం తెలంగాణ ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిందని అన్నారు. ఆయన రచనలు బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పాయని కొనియాడారు. ఈ పరిశోధన వ్యాసాల సంకలనం విద్యార్థులకు, పరిశోధకులకు ఎంతో ఉపయోగపడుతుందని, యువత సాహిత్యాన్ని చదివి స్ఫూర్తి పొందాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ, తెలంగాణ భాష, సంస్కృతి, సాహిత్య పరిరక్షణ ప్రభుత్వ ప్రాధాన్యత అని తెలిపారు. గంగుల సాయిరెడ్డి కవిత్వం నేటి తరానికి ఆదర్శమని, భువనగిరిలో ఇటువంటి సాహిత్య కార్యక్రమాలకు మున్సిపాలిటీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి (ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్) ని మున్సిపల్ చైర్మన్ తంగాళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ దంపతులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్ పిసిసి ప్రధాన కార్యదర్శిపొత్నాక్ ప్రమోద్ కుమార్, రాష్ట్ర రైస్ మిల్లర్ సంఘం కార్యదర్శి పసుపు నూరి నాగభూషణం తో పాటు స్థానిక కవులు, రచయితలు, సాహితీ మేధావులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులకు రూ.15 లక్షల జీవిత బీమా

## ఆగస్టు 15 నుంచి కొత్త పథకం.. నెలకు రూ.1,000 ప్రీమియంతో రుణగ్రహీతలకు బీమా

## రుణం లేని సభ్యులకు రూ.200కే రూ.2 లక్షల బీమా



హైదరాబాద్, ఆగస్టు 13 (వాయిస్ టుడే): తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సహకార పరపతి సొసైటీ సభ్యుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి రూ.15 లక్షల జీవిత బీమా పథకాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు సొసైటీ అధ్యక్షుడు రేండ్ల రాజేష్ తెలిపారు. సచివాలయం, శాసనసభ, లోక్‌భవన్ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సేవలందిస్తున్న సొసైటీ.. మే 2025లో నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించిన తర్వాత సభ్యుల సంక్షేమం, ఆర్థిక భద్రతకు ప్రాధాన్యమిస్తూ పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

### నెలకు రూ.1,000తో రూ.15 లక్షల బీమా

గతంలో నెలకు రూ.800 ప్రీమియంతో కేవలం రూ.2 లక్షల బీమా సౌకర్యం ఉండేదని సొసైటీ అధ్యక్షుడు తెలిపారు. సభ్యులపై అదనపు ఆర్థిక భారం పడకుండా, ప్రీమియాన్ని కేవలం రూ.200 పెంచి నెలకు రూ.1,000 ప్రీమియంతో రూ.15 లక్షల జీవిత బీమా అందించేలా కొత్త పథకాన్ని రూపొందించినట్లు వివరించారు.

రుణగ్రహీత సభ్యులకు ఈ రూ.15 లక్షల బీమా పథకం తప్పనిసరిగా వర్తిస్తుంది.

### రుణం లేని సభ్యులకు రూ.2 లక్షల బీమా

సొసైటీలో రుణం లేని సభ్యులకు కూడా జీవిత బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. నెలకు రూ.200 ప్రీమియంతో రూ.2 లక్షల జీవిత బీమా అందించేలా పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.

### రుణ పరిమితి పెంపు.. వడ్డీ తగ్గింపు


సభ్యుల సంక్షేమంలో భాగంగా ఉద్యోగుల రుణ పరిమితిని పెంచడంతో పాటు, రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించినట్లు సొసైటీ వెల్లడించింది. సభ్యుల్లో పొదుపు అలవాటును పెంపొందించేందుకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను కూడా పెంచినట్లు తెలిపింది.

### 8 శాతం వడ్డీతో ఆర్‌డీ పథకం

సభ్యుల కోసం ఎస్ఆర్‌డీఎస్ (ా=ఱూ) రికరింగ్ డిపాజిట్ పథకాన్ని కూడా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇందులో నెలకు రూ.500 నుంచి రూ.20,000 వరకు పొదుపు చేసుకునే అవకాశం ఉండగా, 8 శాతం వార్షిక వడ్డీ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే 200 మందికి పైగా సభ్యులు ఈ పథకంలో చేరినట్లు సొసైటీ తెలిపింది.

### సభ్యత్వం తీసుకోవాలని విజ్ఞప్తి

సచివాలయం, అసెంబ్లీ, లోక్‌భవన్‌లో పనిచేస్తున్న ఇంకా సొసైటీ సభ్యత్వం తీసుకోని ఉద్యోగులందరూ సొసైటీలో చేరి అందుబాటులో ఉన్న ఆర్థిక ప్రయోజనాలను, బీమా భద్రతను సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షుడు రేండ్ల రాజేష్, పాలకవర్గ సభ్యులు విజ్ఞప్తి చేశారు. "సభ్యుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, పొదుపు మరియు రుణ సౌకర్యాలను మరింత బలోపేతం చేయడమే సొసైటీ లక్ష్యం" అని వారు పేర్కొన్నారు.





# అంబర్‌పేట్ ఫ్లైఓవర్ వద్ద వెంటనే స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలి

## బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి


హైదరాబాద్ : ఆగస్టు 12; (వాయిస్ టూ డే) : అంబర్‌పేట్ ఫ్లైఓవర్ 6వ నంబర్ నుంచి శ్రీ రమణ థియేటర్ చౌరస్తా వరకు రాత్రి వేళల్లో సరైన వీధి దీపాలు లేకపోవడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబోలు నరసింహారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి చీకటిగా ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా బోనాల పండుగ సందర్భంగా మహంకాళి అమ్మవారి ఆలయానికి భక్తుల రాకపోకలు పెరిగిన నేపథ్యంలో ఈ ప్రధాన రహదారిపై లైట్లు లేకపోవడం మరింత ఆందోళనకరమన్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు, ద్విచక్ర వాహనదారులు రాత్రివేళల్లో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే సమస్యను గుర్తించి పరిష్కరించడం అధికారుల బాధ్యత అన్నారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అంబర్‌పేట్ ఫ్లైఓవర్ 6వ నంబర్ నుంచి శ్రీ రమణ థియేటర్ చౌరస్తా వరకు అవసరమైన స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేయాలని ఎర్రబోలు నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.



# హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో జాతీయ జెండాల పంపిణీ



నాచారం (వాయిస్ టుడే) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా నాచారం, హెచ్ఎంటీ నగర్ డివిజన్ పరిధిలో ప్రజలకు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. దేశ ఔన్నత్యాన్ని, కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా ఉప్పల్ నియోజకవర్గం కో–కన్వీనర్ జవాజీ శ్రీధర్ రెడ్డి, డివిజన్ కో–కన్వీనర్ గందమల గోపి, చంద్రమౌళి, రాగిరి మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, వీర ప్రతాప్ రెడ్డి, నవీన్ చింటూ, కొండయ్య మేస్త్రి, వేణుగోపాల్, నాగేష్, రాకేష్ రెడ్డి, క్రాంతి కుమార్, కిట్టు, మంజులవాణి తదితరులు పాల్గొన్నారు.




# గణేష్ నగర్‌లో భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఫలారం బండి ఊరేగింపు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 12(వాయిస్ టుడే ): గణేష్ నగర్‌లో శరత్ మరియు శ్రీకాంత్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అమ్మవారి ఫలారం బండి ఊరేగింపు కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా నూతన అధ్యక్షులు గిరి వర్ధన్ రెడ్డి కలిసి పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. అదేవిధంగా రంగారెడ్డి నగర్‌లో బీజేపీ రాష్ట్ర ఓబిసి సెల్ జనరల్ సెక్రటరీ నందనం దివాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి ఫలారం బండి ఊరేగింపు కార్యక్రమంలో కూడా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక భక్తులు, మహిళలు, యువత, పెద్దలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మన సంప్రదాయాలు, సంస్కృతి, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే ఇలాంటి పండుగలు ప్రజలందరిలో ఐక్యతను, భక్తిభావాన్ని మరింత పెంపొందిస్తాయి. ఈ కార్యక్రమాల్లో కట్ట కుమార్ పులి బలరాం తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ నగర్, రంగారెడ్డి నగర్ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యంతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.



## యాదాద్రి ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డితో ధర్మకర్తల మండలి సభ్యుడి భేటీ

నాచారం (వాయిస్ టుడే): యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డితో ధర్మకర్తల మండలి సభ్యుడు విజయేందర్ గౌడ్ తుళ్ళ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో కలిసి ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ నెల 14న జరగనున్న ధర్మకర్తల మండలి సమావేశంలో చర్చించనున్న భక్తుల సౌకర్యాలు, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల విస్తరణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, పరిపాలనను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించినట్లు విజయేందర్ గౌడ్ తెలిపారు. యాదాద్రి క్షేత్రానికి దేశవ్యాప్తంగా మరింత గుర్తింపు తీసుకురావడంతో పాటు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి ఆశీస్సులతో యాదాద్రి క్షేత్ర వైభవాన్ని మరింత పెంపొందిస్తూ భక్తుల సేవలో అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.




## హర్ ఘర్ తిరంగా -- భారీ ర్యాలీ

కుత్బుల్లాపూర్ ఆగస్టు 12(వాయిస్ టుడే ): బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు జే.కే. శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో, శ్రీనివాస్ నగర్ నవోదయ స్కూల్ నుంచి చైతన్య స్కూల్ మీదుగా జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వరకు సుమారు 2,000 మంది విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలతో హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జాతీయ జెండాలతో దేశభక్తిని చాటుతూ ర్యాలీ ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు అన్నద గౌడ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లారెడ్డి జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి నందం దివాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విగ్నేష్ చారి, వాసు, సుధ, భరత్ సింహారెడ్డి, సురేష్ రెడ్డి, సిద్ధిరాం రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకులు సతీష్ గౌడ్, విద్యాసాగర్, రమేష్, రవి యాదవ్, రమేష్ యాదవ్, రంగ శ్రీనివాస్ గౌడ్, రాజు యాదవ్, నాగరాజు యాదవ్, జగన్మదిరాజ్, యాదగిరి యాదవ్, జగదీశ్ కుమార్ యాదవ్, మార్చాల శ్రీనివాస్, వసుంధర, రేణుక, తేజస్విని, సబిత, సంధ్య పాల్గొన్నారు.



## ఎస్.పి.ఆర్. గ్లోబల్ స్కూల్‌లో ఆషాఢ మాస బోనాల సంబరాలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 12(వాయిస్ టుడే): ఎస్.పి.ఆర్. గ్లోబల్ స్కూల్‌లో ఆషాఢ మాస బోనాల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, బోనాల పండుగ విశిష్టతను తెలియజేస్తూ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.



## పటాన్‌చెరులో ఘనంగా తిరంగా యాత్ర

### పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్

పటాన్ చెరు (వాయిస్ టుడే) : స్వాతంత్ర్య దినోత్సవానికి మూడు రోజుల ముందు పటాన్‌చెరు పట్టణంలో యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో బీఆర్ఎస్ నాయకులు, వీణ= ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబూని, దేశభక్తి నినాదాలతో సాగిన ఈ యాత్రలో ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, సౌభ్రాతృత్వం, జాతీయ స్ఫూర్తిని చాటుతూ తిరంగా యాత్ర ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు, యువతే దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులు అని పేర్కొంటూ, వారిలో దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, జాతీయ స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో యువత కీలక పాత్ర పోషించాలని, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

# దేశ భవిష్యత్తు యువత చేతిలో..

**మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరులో ఘనంగా తిరంగా యాత్ర**



పటాన్ చెరు (వాయిస్ టుడే) : దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని..యువత శక్తిని సక్రమమైన మార్గంలో వినియోగించినప్పుడే దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మాదక ద్రవ్యాల మహమ్మారి యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. దేశభక్తి, జాతీయ సమైక్యత, యువతలో చైతన్యం పెంపొందించే లక్ష్యంతో యువజన వికాస సమితి ఆధ్వర్యంలో.. పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన తిరంగా యాత్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై.. ప్రారంభించారు. జాతీయ జెండాలను చేతబూని పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత, ప్రజలు ఉత్సాహంగా యాత్రలో పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో పటాన్చెరు వీధులు మార్మోగాయి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. విద్య, క్రీడలు, విజ్ఞానం, సాంకేతిక రంగాల్లో యువత రాణిస్తూ దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని సూచించారు.

**మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి**

డ్రగ్స్ యువత జీవితాలను చిన్నాభిన్నం చేయడంతో పాటు కుటుంబాలను, సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని, నేర ప్రవృత్తి పెరిగే ప్రమాదం ఉందన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి తమ జీవితాలను ఉన్నత లక్ష్యాల వైపు మలుచుకోవాలని సూచించారు.

డ్రగ్స్ నియంత్రణ కేవలం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసు శాఖతో పాటు ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించి డ్రగ్స్ నిర్మూలనకు సహకరించాలని కోరారు.

**దేశభక్తితో పాటు సామాజిక బాధ్యత అవసరం**

తిరంగా యాత్ర వంటి కార్యక్రమాలు యువతలో దేశభక్తిని పెంపొందించడంతో పాటు సామాజిక బాధ్యతను గుర్తు చేస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి యువతే ప్రధాన శక్తి అని, ఆరోగ్యకరమైన, క్రమశిక్షణతో కూడిన, మాదక ద్రవ్యాలకు దూరమైన యువతతోనే బలమైన భారతదేశాన్ని నిర్మించగలమని అన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన యువజన వికాస సమితి ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్, బల్వంత్, హమీద్, ధనరాజ్, షకీల్, కొండల్, టింకు, యువజన వికాస సమితి అధ్యక్షులు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి విజయ్ గౌడ్, యువత, విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇస్నాపూర్‌లో ఎర్రోళ్ల రవి వై ఆర్ కె యువసేన సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి పోలవరం బండి ఊరేగింపు

పటాన్ చెరు (వాయిస్ టుడే) : పటాన్ చెరు నియోజకవర్గ ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల ఎర్రోళ్ల రవి, అజీజ్ వై ఆర్ కె యువసేన సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి పలారం బండి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఆషాడమాసం పురస్కరించుకుని అమ్మవారి పలారం బండి ఊరేగింపు అంగరంగ వైభవంగా పోతురాజుల నృత్యాలతో సాంప్రదాయపద్ధంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గూడెం మధుసూదన్ రెడ్డి మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పటాన్చెరు మాజీ జడ్పిటిసి గడిల శ్రీకాంత్ గౌడ్ బిఆర్ఎస్వి పార్టీ విద్యార్థి విభాగం నాయకులు ఎండి మేరాజ్ ఖాన్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ఆటపాటలతో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మచ్చకిషోర్ కోఆప్షన్ సభ్యులు నిజాముద్దీన్ బాబా మరియు ఎర్రోళ్ల రవి, అజీజ్ భాయ్ మరియు వారి యువసేన సభ్యులు ఇస్నాపూర్ గ్రామ వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పటాన్‌చెరులో ఘనంగా ఆషాఢ బోనాల పలారం బండి ఊరేగింపు

### ఇస్నాపూర్, పటాన్ చెరు లోని పలు పలారం బండి ఉత్సవాలలో పాల్గొన్న మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్, పటాన్ చెరు ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్




పటాన్ చెరు (వాయిస్ టుడే) : పటాన్‌చెరు పట్టణంతో పాటు ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఆషాఢ మాస బోనాల పండుగ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలారం బండి ఊరేగింపు కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కౌన్సిలర్ మన్నే రాఘవేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన పలారం బండి వేడుకలకు నీలం మధు ముదిరాజ్, కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పటాన్‌చెరు పట్టణంలో యాదవ సంఘం, ముదిరాజ్ సంఘం, గోకుల్ యూత్, గోనెమ్మ బస్తి, జూనియర్ బాయ్స్ యూత్ మరియు వివిధ కాలనీల కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన పలారం బండ్ల ఊరేగింపుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను, యూత్ సభ్యులను ఆయన అభినందించారు అనంతరం జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు నరసింహ రెడ్డి నివాసంలో తేనీటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ రెడ్డి, ౹ాజజ ప్రధాన కార్యదర్శి చిన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, నాయకులు కాసాని వీరేష్, కౌన్సిలర్స్ గోపాల్ రెడ్డి, సంగన్నగారి గోపాల్, దస్తగిరి, సంపత్ రెడ్డి, వెంకటేష్ నాయక్, సందీప్ గౌడ్, నారాయణదాసు, మణికంఠ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, యూత్ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనుభవపూర్వక అభ్యాసానికి గీతం పెద్దపీట

**ఆటోడెస్క్ ఫ్యూజన్ ఇన్ సైడర్ కార్యక్రమం ఏర్పాటు**

**చురుకుగా పాల్గొన్న విద్యార్థులు**



పటాన్ చెరు (వాయిస్ టుడే) : వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇంజనీరింగ్, సాంకేతిక రంగాలలో రాణించడానికి అవసరమైన పరిశ్రమతో అనుబంధం, అనుభవపూర్వక అభ్యాసాలకు హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా, గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఒకరోజు 'ఆటోడెస్క్ ఫ్యూజన్ ఇన్ సైడర్' పేరిట నైపుణ్య పెంపుదల కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించింది. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై ప్రత్యక్ష అనుభవాన్ని పొందడానికి, ఉత్పత్తి రూపకల్పన, ఇంజనీరింగ్ లోని తాజా పరిణామాలను అర్థం చేసుకోవడానికి ఇది ఒక అవకాశాన్ని కల్పించింది. క్వాలిటీ అస్యూరెన్స్ మేనేజర్ సుజయ్ డిసౌజా నేతృత్వంలోని ఆటోడెస్క్ పరిశ్రమ నిపుణులతో కూడిన ఎనిమిది మంది బృందం, విద్యార్థులతో సంభాషించి, అభివృద్ధి చెందుతున్న ఇంజనీరింగ్, ఉత్పత్తి–అభివృద్ధి రంగంపై విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. కొత్త ఆటోడెస్క్ ఉత్పత్తుల పరీక్ష, అనువర్తనాన్ని కూడా ప్రదర్శించి, విద్యార్థులకు అధునాతన రూపకల్పన, ఇంజనీరింగ్ సాధనాలపై ప్రత్యక్ష అనుభవాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులకు మూడు వారాల వ్యవధిలో పూర్తి చేయడానికి రూపకల్పన, అనుకరణ, సాంకేతిక చిత్రలేఖనం, చిత్రీకరణ (design, simulation, technical drawing and rendering)తో కూడిన డిజైన్ సవాళ్లు ఇచ్చారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ప్రాజెక్టు బృందాలు, వ్యక్తిగత ప్రతిభావంతులను వారి పనితీరు, ప్రాజెక్టు ఫలితాల ఆధారంగా అవార్డులతో సత్కరించనున్నారు. విద్యార్థులు, నిజ జీవిత సవాళ్లను పరిష్కరించడానికి ఇంజనీరింగ్ పరిజ్ఞానం, డిజైన్ థింకింగ్, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను ఎలా అన్వయించగలరో ప్రదర్శిస్తూ, బరువును మోయగలిగే ఎక్సోస్కెలిటన్, స్వయంప్రతిపత్తితో పనిచేసే నదీ శుభ్రత రోబోట్ వంటి వినూత్న ఉత్పత్తి–అభివృద్ధి భావనలను కూడా ప్రదర్శించారు. కోర్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ రమేష్ వడ్డి, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జయ ప్రకాష్ శ్రీవాస్తవ, ఆటోడెస్క్ ప్రతినిధులకు స్వాగతం పలికి, వారిని సత్కరించారు. ఇంజనీరింగ్ వృత్తిలో మారుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడంలో పరిశ్రమ–విద్యాసంస్థల సహకారం ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు. ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అధ్యాపకుడు డాక్టర్ వీరప్రతాప్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని, ఆటోడెస్క్ నిపుణులతో అర్థవంతమైన చర్చలలో నిమగ్నమయ్యారు. విద్యార్థులు ఉత్సాహంగా ప్రశ్నలడిగి, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను బలోపేతం చేసుకోవడానికి, పరిశ్రమ పోకడలను అన్వేషించడానికి, అధునాతన ఇంజనీరింగ్ సాంకేతికతల ఆచరణాత్మక అనువర్తనాలను అర్థం చేసుకోవడానికి ఈ కార్యక్రమం ఒక సుసంపన్నమైన వేదికను అందించింది.

# పేద, మధ్యతరగతి వర్గాల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: బండి రమేష్



కూకట్‌పల్లి: ఆగస్టు 12 (వాయిస్ టుడే): పేద, మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి 9వ ఫేజ్ గోకుల్ ప్లాట్స్ వద్ద నిర్మించనున్న ఇందిరమ్మ టవర్ల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీతో కలిసి బండి రమేష్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ఎంతో విలువైన ప్రభుత్వ భూమిని నామమాత్రపు ధరకు పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు ఇళ్లు నిర్మించి అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హైదరాబాద్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మొత్తం 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రూ.807 కోట్ల అంచనా వ్యయంతో పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయని చెప్పారు.

ఒక్కో ప్లాట్‌కు ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ అందిస్తుందని, లబ్ధిదారుడు రూ.6 లక్షల వాటా చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షలకు మించని వారు ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత, నిబంధనలు, విధి విధానాలను తెలుసుకుని మీ-సేవా కేంద్రాలు లేదా 8096958096 వాట్సాప్ సేవల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు ఆగస్టు 15 చివరి తేదీ అని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని బండి రమేష్ కోరారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచే శ్రీకారం చుట్టడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుష్పారెడ్డి, తూము వేణు, దినేష్ కుమార్, సాయిబాబు చౌదరి, రంగమోహన్, వినోద్, శంకర్, రాజేష్, కిల్లారి శ్రీనివాస్, చావా శ్రీనివాస్, గోపాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



## గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ యూనియన్ ఆధ్వర్యంలో మృతి చెందిన కార్మిక కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ యూనియన్ ఆధ్వర్యంలో సెంట్రింగ్ వర్కర్‌గా పనిచేసిన రాజ్‌కుమార్ మూడు నెలల క్రితం మృతి చెందిన నేపథ్యంలో, ఆయన భార్య ఊర్మిళకు యూనియన్ సభ్యులు రూ.50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు అహ్మద్ మాట్లాడుతూ, యూనియన్ స్థాపించినప్పటి నుంచి మృతి చెందిన పలువురు కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమం కోసం యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ చైర్మన్ యాదగిరి, హెచ్‌ఎఫ్ నగర్ అధ్యక్షుడు అహ్మద్, రహీమ్, ముజీబ్ ఫరూక్, శ్రీనివాస్, శివాజీ, టైషన్ శ్రీను, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్ నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఉప్పల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బీటీ రోడ్లు, అంతర్గత సీసీ రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ లైన్లు దెబ్బతిన్నాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, కామర్స్, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను కలిసి వినతిపత్రం సమర్పించారు.దెబ్బతిన్న రోడ్ల కారణంగా ప్రజలకు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పలు ప్రాంతాల్లో వర్షపు నీటి పారుదల వ్యవస్థ కూడా దెబ్బతిన్నందున ప్రజల భద్రత దృష్ట్యా తక్షణ చర్యలు అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో కొత్త బీటీ రోడ్ల నిర్మాణం, దెబ్బతిన్న సీసీ రోడ్ల పునర్నిర్మాణం, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ లైన్ల అభివృద్ధి కోసం అవసరమైన నిధులను మంజూరు చేయాలని మంత్రి శ్రీధర్ బాబు ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.ప్రజల సౌకర్యం, సురక్షిత రాకపోకలు, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యల పరిష్కారం కోసం ఈ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## మెరుగు శివకృష్ణ చొరవతో దివ్యాంగుడికి కృత్రిమ కాలు అందజేత



కూకట్‌పల్లి, ఆగస్టు 12 (వాయిస్ టుడే): ప్రమాదంలో ఎడమ కాలును కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న గజ్వేల్‌కు చెందిన సాయిలుకు తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగు శివకృష్ణ చొరవతో కృత్రిమ కాలు అందజేశారు. సాయిలు ప్రమాదంలో కాలును కోల్పోయి చాలా కాలంగా రోజువారీ పనులు చేసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న మెరుగు శివకృష్ణ వెంటనే స్పందించారు. ఆయన కూకట్‌పల్లిలోని భారత్ వికాస్ పరిషత్ వికలాంగుల పునర్వసతి కేంద్రం ట్రస్ట్‌ను సంప్రదించి, సాయిలుకు అవసరమైన కృత్రిమ కాలు అందేలా చర్యలు తీసుకున్నారు. శివకృష్ణ చొరవతో కృత్రిమ కాలు అందడంతో సాయిలు ఆనందం వ్యక్తం చేశారు. ఇకపై రోజువారీ పనులను మరింత సులభంగా చేసుకునే అవకాశం లభించడంతో ఆయన జీవితంలో కొత్త ఆశలు చిగురించాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ అధ్యక్షులు, సీనియర్ నాయకులు వేల్పుగొండ వెంకటస్వామి, శాంతి వికలాంగుల సంఘం ప్రతినిధి గంటి భ్రమరాంబ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత్ వికాస్ ట్రస్ట్ మేనేజర్ నరేంద్ర, టెక్నీషియన్లు రఘు, మధు, స్వామి, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెరుగు శివకృష్ణ మాట్లాడుతూ సమాజంలో ఇంకా అనేక మంది దివ్యాంగులు సహాయం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. దాతలు ముందుకు వచ్చి పేద కుటుంబాలకు చెందిన దివ్యాంగులకు విద్య, ఉపాధి, వైద్యం, వివాహం వంటి అంశాల్లో ఆర్థిక సహాయం అందించాలని కోరారు. సాయిలుకు కృత్రిమ కాలు అందించేందుకు సహకరించిన భారత్ వికాస్ ట్రస్ట్‌కు వికలాంగుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అవసరంలో ఉన్న ప్రతి దివ్యాంగుడికి అండగా నిలవడం మనందరి సామాజిక బాధ్యత అని మెరుగు శివకృష్ణ పేర్కొన్నారు.

## 'హర్ ఘర్ తిరంగా'లో పాల్గొన్న బీజేపీ నాయకుడు శ్రీరామ్ వెంకట్



సికింద్రాబాద్, ఆగస్ట్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటిచెప్పే 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో బీజేపీ నాయకుడు శ్రీరామ్ వెంకట్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన నివాసంపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ వెంకట్ మాట్లాడుతూ.. తిరంగా కోట్లాది భారతీయుల గర్వం, త్యాగం, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ప్రజల్లో దేశభక్తి స్ఫూర్తిని మరింత పెంపొందిస్తోందని పేర్కొన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశంపై తమకున్న గౌరవాన్ని చాటాలని పిలుపునిచ్చారు. దేశ ప్రగతి, ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతను నిర్వర్తించాలని, యువత దేశభక్తి స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. 'ప్రతి ఇంటా తిరంగా.. ప్రతి హృదయంలో దేశభక్తి' అనే స్ఫూర్తితో ప్రజలందరూ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగస్వాములు కావాలని శ్రీరామ్ వెంకట్ పిలుపునిచ్చారు.

# యువతలో దేశభక్తి, జాతీయతా భావాలను పెంపొందించాలి

## వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి: ఆగస్టు 12 (వాయిస్ టుడే): యువతలో దేశభక్తి, జాతీయతా భావాలతో పాటు సమాజం పట్ల బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో జాతీయ గీతం 'వందేమాతరం' 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విశ్వహిందూ పరిషత్--బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "రన్ ఫర్ వందేమాతరం--విద్యార్థి దళ్" కార్యక్రమం కూకట్‌పల్లిలో దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వడ్డేపల్లి రాజేశ్వరరావు యువత, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో యువత, విద్యార్థులు, దేశభక్తులు జాతీయ జెండాలను చేతబూని "వందేమాతరం", "భారత్ మాతాకీ జై" నినాదాలతో ర్యాలీలో పాల్గొన్నారు. వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ యువత




మత్తుపదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటూ విద్య, క్రీడలు, సేవా కార్యక్రమాల వైపు అడుగులు వేయాలని సూచించారు. "విద్యార్థి శక్తి--దేశ శక్తి" అని పేర్కొంటూ నేటి విద్యార్థులే రేపటి భారతదేశ భవిష్యత్తుకు మార్గదర్శకులని అన్నారు.

ఆరోగ్యకరమైన, క్రమశిక్షణతో కూడిన, దేశభక్తి భావాలు కలిగిన సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. వందేమాతరం వంటి దేశభక్తి గీతాలు భారత స్వాతంత్ర్యోద్యమ సమయంలో ప్రజల్లో స్ఫూర్తిని, ఐక్యతను నింపాయని, అలాంటి జాతీయ భావాలను నేటి తరానికి చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రాంత ఉపాధ్యక్షులు మోహన్ రావు, ప్రాంత సహాయ కార్యదర్శి రమేష్, బజరంగ్ దళ్ నిర్వాహకులు, బీజేపీ నాయకులు జీవన్, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ చారి, శివాచారి, మహేందర్‌తో పాటు విద్యార్థులు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కొల్లూరులో అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి జాతర

**భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు.**

**జాతరను ఘనంగా నిర్వహించిన మాజీ కౌన్సిలర్ మయూరి రాజు గౌడ్.**

పటాన్ చెరు (వాయిస్ టుడే) : తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరు గ్రామంలో పోచమ్మ తల్లి ఆషాడ మాస జాతర మహోత్సవం కనువిందుగా, అంగరంగ వైభవంగా జరిగింది. మాజీ కౌన్సిలర్ మయూరి రాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాతర ఉత్సవాలు గ్రామంలో పండగ వాతావరణాన్ని నింపాయి. వారు మాట్లాడుతూ, భక్తులకు అందరికీ ఆషాడ మాస పోచమ్మ తల్లి బోనాల పండుగ శుభాకాంక్షలు, ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని కొల్లూరు గ్రామ దేవత పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరిగింది,గ్రామం నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు.

పోచమ్మ తల్లి ఆశీస్సులు, దివ్య ఆశీర్వాదం మన అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నాం" అని తెలిపారు. జాతర విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ పెద్దలకు, భక్తులకు, యువతకు పేరుపేరునా అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రాజు గౌడ్, ప్రకాష్ గౌడ్, కోమటి శ్రీను, దయారి సూరి, ఎస్.సత్తి, ఎస్.మల్లేష్,శ్రీనివాస్,ఎస్.బాలరాజు, సురేష్ బ్యాగారి,మల్లికార్జున్, గ్రామ ప్రజలు, గ్రామ యువత, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఐక్యతే లక్ష్యం

**పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షుడిగా పత్తి నర్సింహ ఏకగ్రీవ ఎన్నిక**



పటాన్ చెరు (వాయిస్ టుడే) : జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాలని టి యు డబ్ల్యూజె ఐజేయు పటాన్‌చెరు నియోజకవర్గ నూతన అధ్యక్షుడు పత్తి నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం రామచంద్రాపురం పట్టణంలోని లక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించిన జర్నలిస్టుల సమావేశంలో పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షుడిగా పత్తి నర్సింహను జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పత్తి నర్సింహ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న జర్నలిస్టు మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను పదవిగా కాకుండా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పనిచేసే అవకాశంగా భావిస్తున్నానన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సంఘం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, వృత్తి గౌరవం, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగుతానన్నారు. వ్యక్తిగత విభేదాలకు తావులేకుండా జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. తన ఎన్నికకు సహకరించిన టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీ, ఉపాధ్యక్షులు పైసల్, జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులందరికీ పత్తి నర్సింహ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన ఎన్నికకు సహకరించిన పటాన్‌చెరు నియోజకవర్గ జర్నలిస్టు మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. నూతన అధ్యక్షుడిగా పత్తి నర్సింహ ఎన్నిక కావడం పట్ల జర్నలిస్టు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేసి, వారి సమస్యల పరిష్కారానికి సంఘం తరఫున కృషి చేయాలని ఆకాంక్షించారు.



## భక్తిశ్రద్ధలతో బోనాల జాతర -- తొట్టెల కార్యక్రమం

పటాన్ చెరు (వాయిస్ టుడే) : బండ్లగూడ గ్రామ యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బోనాల జాతర తొట్టెల కార్యక్రమంలో మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగలో యువత పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## జూబ్లీహిల్స్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్‌గా జోళ్ళు ఆనంద్ రావు నియామకం



హైదరాబాద్, జూబ్లీహిల్స్, ఆగస్టు 12: (వాయిస్ టుడే ) బోరబండకు చెందిన జోళ్ళు ఆనంద్ రావు జూబ్లీహిల్స్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్‌గా నియమితులయ్యారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జోళ్ళు ఆనంద్ రావు మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి, ఎస్సీ సెల్ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. అలాగే పార్టీ నాయకత్వం సూచించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు జోళ్ళు ఆనంద్ రావుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన పార్టీ అభివృద్ధికి విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
గురువారం 13 ఆగస్టు 2026

# హైదరాబాద్‌లో 14వ CNC-2026 కేబుల్ నెట్ కన్వర్జెన్స్

## కేబుల్ టీవీ, బ్రాడ్‌బ్యాండ్, ఇంటర్నెట్, OTT రంగాలకు కీలక వేదిక

## కేబుల్ ఆపరేటర్ల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి: మిద్దెల జితేందర్

## రూ.100 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



హైదరాబాద్, ఆగస్టు 12 (వాయిస్ టుడే): కేబుల్ టీవీ, బ్రాడ్‌బ్యాండ్, ఇంటర్నెట్, టెలికం, ఓటీటీ, ఐపీటీవీ, ఎఫ్‌టిటిహెచ్, డిజిటల్ కనెక్టివిటీ రంగాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి వేదికగా 14వ CNC-2026 కేబుల్ నెట్ కన్వర్జెన్స్‌లిలి నిలవనుంది. ఆగస్టు 13, 14, 15 తేదీల్లో హైదరాబాద్ హెచ్‌ఐటెక్స్‌లో ఈ సదస్సు జరగనుంది. సీఎన్‌సీ గ్రూప్ ఛైర్మన్ రాము ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ కేబుల్ టీవీ, ఎంఎస్‌ఓలు, ఇంటర్నెట్, టెలికం సర్వీసెస్ ఇన్‌ఫ్రా సంఘం అధ్యక్షుడు లిలిమిద్దెల జితేందర్‌లిలి సదస్సు వివరాలను వెల్లడించారు.

### ఆధునిక సాంకేతికతకు వేదిక

CNC-2026లో బ్రాడ్‌బ్యాండ్, కేబుల్ టీవీ, ఓటీటీ, ఎఫ్‌టిటిహెచ్, ఐపీటీవీ, ఐఓటీ, సీసీటీవీ, హోమ్ ఆటోమేషన్, ఐసీటీ తదితర రంగాలకు సంబంధించిన ఆధునిక పరికరాలు, సేవలను ప్రదర్శించనున్నారు. ఆప్టికల్ కేబుల్స్, రూటర్లు, సీఎంఏటీఎస్, సెట్‌టాప్ బాక్సులు, స్ట్రీమింగ్ ప్లాట్‌ఫార్మ్స్, సీడీఎన్, క్లౌడ్ సర్వీసెస్, డేటా సెంటర్లు, సైబర్ సెక్యూరిటీ, ఏఐ, ఆటోమేషన్ వంటి సాంకేతిక పరిష్కారాలను ఒకే వేదికపై తెలుసుకునే అవకాశం ఉంటుందని మిద్దెల జితేందర్ తెలిపారు.

### కేబుల్ రంగంలో వేగంగా మార్పులు

కేబుల్ టీవీ రంగం కేవలం ప్రసార సేవలకు పరిమితం కాకుండా ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్, ఎఫ్‌టిటిహెచ్, ఓటీటీ, ఐపీటీవీ, క్లౌడ్, ఏఐ, స్మార్ట్ హోమ్, సైబర్ సెక్యూరిటీ వంటి డిజిటల్ సేవల వైపు వేగంగా విస్తరిస్తోందన్నారు.

CNC-2026 ద్వారా కేబుల్ ఆపరేటర్లు, ఎంఎస్‌ఓలు, ఎల్‌సీఓలు, ఐఎస్‌పీలు, టెక్నాలజీ సంస్థలు, సర్వీస్ ప్రొవైడర్ల మధ్య నెట్‌వర్కింగ్, కొత్త భాగస్వామ్యాలు, మార్కెట్ విస్తరణ, వ్యాపార అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు.

### 3-4 లక్షల మందికి జీవనాధారం

తెలంగాణలో గత మూడు దశాబ్దాలుగా కేబుల్ టీవీ రంగం ప్రజలకు సమాచార, వినోదం, డిజిటల్ కనెక్టివిటీ సేవలను అందిస్తోందని మిద్దెల జితేందర్ చెప్పారు. ఈ రంగంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి సుమారు 3 నుంచి 4 లక్షల మంది ఆపరేటర్లు, సాంకేతిక సిబ్బంది, కార్మికులు, వారి కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు.

### కార్పొరేట్ సంస్థలతో చిన్న ఆపరేటర్లకు పోటీ

పెద్ద కార్పొరేట్ సంస్థలు కేబుల్ టీవీ, బ్రాడ్‌బ్యాండ్, ఇంటర్నెట్ రంగాల్లోకి వేగంగా ప్రవేశిస్తుండటంతో చిన్న, మధ్యతరహా కేబుల్ ఆపరేటర్లు తీవ్ర పోటీని ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చిన్న ఆపరేటర్లకు సాంకేతిక ఆధునీకరణ, కొత్త పరికరాలు, శిక్షణ, మౌలిక వసతులు, ఆర్థిక సహాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు.

### రూ.100 కోట్లతో సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

కేబుల్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డిలిలి ప్రత్యేక చొరవ తీసుకుని తెలంగాణ కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మిద్దెల జితేందర్ విజ్ఞప్తి చేశారు.

కార్పొరేషన్‌కు రూ.100 కోట్ల నిధులులిలి కేటాయించి, వాటిని సాంకేతిక ఆధునీకరణ, పరికరాల కొనుగోలు, శిక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి, ఆర్థిక సహాయం, కేబుల్ రంగ కార్మికుల సంక్షేమానికి వినియోగించాలని కోరారు. ప్రభుత్వం అండగా నిలిస్తే చిన్న, మధ్యతరహా కేబుల్ ఆపరేటర్లు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని కార్పొరేట్ సంస్థలతో పోటీ పడుతూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలరని మిద్దెల జితేందర్ అన్నారు. ఈ సమావేశంలో జచీజ గ్రూప్ అధినేత రాము, కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి, జి. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## డా. పెరుక రాజుకు మరో అరుదైన గౌరవం

### సాహిత్య సేవలకు గుర్తింపుగా జీవితకాల సభ్యత్వం.. గౌరవ డాక్టరేట్ ప్రదానం

హైదరాబాద్, ఆగస్టు 10, 2026 (వాయిస్ టుడే న్యూస్): ప్రముఖ కవి, రచయిత, సాహిత్య విమర్శకుడు, అనువాదకుడు, బహుభాషా కోవిదుడు, భారత సైన్యంలో జూనియర్ కమిషన్డ్ అధికారిగా సేవలందిస్తున్న లిలిడా. పెరుక రాజులిలికు మరో అరుదైన గౌరవం లభించింది. సాహిత్యం, అనువాదం, నైతిక విలువల పరిరక్షణ, మానవతా సేవా రంగాల్లో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా లిలిఅంతర్జాతీయ నైతిక విలువల అకాడమీలిలి జీవితకాల సభ్యత్వాన్ని ప్రదానం చేసింది. అదేవిధంగా సంగీతం, కళల విశ్వవిద్యాలయం ఎంబీఆర్ ఆధ్వర్యంలో ఫరీదాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సాహిత్యం, అనువాద రంగాల్లో డా. పెరుక రాజు చేసిన విశేష కృషికి గుర్తింపుగా లిలిగౌరవ డాక్టరేట్‌లిలి ప్రదానం చేశారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి, ప్రముఖ పౌరులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### 15 గ్రంథాల రచన

ఆంగ్ల సాహిత్యంలో స్నాతకోత్తర పట్టాతో పాటు పీహెచ్‌డీ, మూడు గౌరవ డాక్టరేట్‌లు పొందిన డా. పెరుక రాజు వివిధ భాషల్లో లిలి15 గ్రంథాలను రచించారులిలి. కవిత్వం, కథాసాహిత్యం, సాహిత్య విమర్శ, అనువాద రంగాల్లో ఆయన విశేష సేవలందిస్తున్నారు. ఆయన రచనల్లో లిలిదేశభక్తి, మానవీయ విలువలు, సామాజిక న్యాయం, జాతీయ సమైక్యతలిలి ప్రధాన అంశాలుగా ప్రతిధ్వనిస్తాయి.

'మై గిఫ్ట్' ద్వారా సేవా కార్యక్రమాలు

'మై గిఫ్ట్' స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడిగా డా. పెరుక రాజు విద్య, సేవ, మానవతా కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవలందిస్తున్నారు. లిలి"ప్రోత్సాహమే గొప్ప బహుమతి" అనే సందేశంతో విద్యార్థులు, యువతను ప్రోత్సహిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. సైనికుడిగా, సాహితీవేత్తగా, అనువాదకుడిగా, మానవతావాదిగా డా. పెరుక రాజు అందిస్తున్న బహుముఖ సేవలకు లభిస్తున్న ఈ గౌరవాలు ఆయన కృషికి గుర్తింపుగా నిలుస్తున్నాయని పలువురు అభినందించారు.



## జాతీయ పతాకం దేశ గౌరవానికి ప్రతీక

హైదరాబాద్, ఆగస్టు 12: దేశ స్వాంతంత్ర్య దినోత్సవ వేడులకు ఓ పండుగలా జరుపుకోవాలని, స్వాతంత్ర్య స్ఫూర్తి రెపరెపలాడాలని జైన్ ఆచార్య పూజ్య శ్రీవిమల్ సాగర్ సురిశ్వర్ జీ మహారాజ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్'లో భాగంగా చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని విజయవంతం చేసి దేశభక్తిని చాటుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 పశు సంక్షేమ అభియాన్ జిల్లా చైర్మన్ ప్రేమ్చంద్ మునోద్, ప్రాణిమిత్ర రమేష్ జాగిర్దార్ ఫౌండేషన్ ట్రస్టీ రిదీష్ జాగిర్దార్ జైన్, ఆల్ ఇండియా జైన్ మైనారిటీ ఫెడరేషన్, భారతీయ ప్రాణిమిత్ర సంఘ్ ప్రతినిధులు ఆధ్వర్యంలో కాచిగూడలో ప్రజలకు జాతీయ జెండాలను అందజేశారు. ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రతి ఇంటా జాతీయ జెండాను ఎగురవేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. జాతీయ పతాకం దేశ గౌరవానికి ప్రతీక అని అన్నారు. త్రివర్ణ పతాకం ప్రాముఖ్యత, దాని పట్ల ప్రతి పౌరుడు చూపాల్సిన గౌరవం, దేశభక్తి భావనను వివరించారు. ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముకేష్ చౌహాన్, రాజ్నారాయణ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమం, విద్యార్థుల సమస్యలపై పోలీస్ కమిషనర్‌తో చర్చ

హైదరాబాద్, ఆగస్టు 12: మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ కమిషనర్ శ్రీమతి సుమతి గారిని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకు మణికంఠ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ యంగలి గోపి గౌడ్‌లు బుధవారం ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమం, విద్యార్థుల సమస్యలు, సామాజిక అంశాలకు సంబంధించిన పలు విషయాలపై కమిషనర్ సుమతితో వారు చర్చించారు. అనంతరం కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా సెక్రటరీ సురేష్, విద్యార్థి నాయకుడు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## జంతర్ మంతర్‌లో జర్నలిస్టుల ధర్నాకు కేంద్రం స్పందన

### టీడబ్ల్యూజేఎఫ్ వినతిపై చర్యలు ప్రారంభం

### ప్రెస్ కౌన్సిల్‌కు కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ లేఖ

హైదరాబాద్, ఆగస్టు 12: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జూలై 27న ఢిల్లీలోని జంతర్ మంతర్ లో నిర్వహించిన జర్నలిస్టుల ధర్నా పై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. టీడబ్ల్యూజేఎఫ్ ధర్నా అనంతరం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన వినతిపత్రం పై చర్యలు ప్రారంభమయ్యాయి. జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత,చట్టపరమైన రక్షణ తదితర అంశాలపై టీడబ్ల్యూజేఎఫ్ ప్రధానమంత్రి కార్యాలయానికి వినతిపత్రం సమర్పించింది. ఈ వినతి పత్రంలో అక్రెడిటెడ్ జర్నలిస్టులకు 50 శాతం రైల్వే ఛార్జీ రాయితీ, ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ పునరుద్ధరణ, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యకు చట్టపరమైన పరిష్కారం, స్వతంత్ర నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు, వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించడం/సవరణలు చేయడం, జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం, ప్రింట్,ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియా ఉద్యోగులకు రక్షణ, కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు, జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం తదితర డిమాండ్లను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఈ వినతిపై PMOPG/D/2026/0139147 నంబరుతో జూలై 28న ఫిర్యాదు నమోదు కాగా, సంబంధిత అంశాన్ని పరిశీలించేందుకు మీడియా యూనిట్ సెల్-Iకి బదిలీ చేసినట్లు రిజిస్ట్రేషన్ వివరాల్లో నమోదైంది. మరో కీలక పరిణామంగా, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నుంచి 2026 ఆగస్టు 8న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) కార్యదర్శికి అధికారిక లేఖ జారీ అయింది. టీడబ్ల్యూజేఎఫ్ తరఫున సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సమర్పించిన ఫిర్యాదు ను ప్రస్తావిస్తూ, జర్నలిస్టుల సంక్షేమం, సేవా పరిస్థితులు, చట్టపరమైన రక్షణ, సామాజిక భద్రత, కార్మిక హక్కులకు సంబంధించిన అంశాలపై తగిన చర్యలు తీసుకుని, ఫిర్యాదును వీలైనంత త్వరగా పరిష్కరించాలని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను కేంద్ర మంత్రిత్వ శాఖ కోరింది. తమ విజ్ఞప్తి మేరకు రైల్వే రాయితీ విషయం పై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కూడా స్పందించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని మామిడి సోమయ్య కోరారు.

# ఆయుష్ హౌస్ సర్జన్లకు న్యాయం చేయాలి

### సమాన స్టైపెండ్ కోసం టీఆర్ఎస్ మద్దతు

### వరంగల్‌లో నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపిన లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు



వరంగల్, ఆగస్టు 12: ఆయుష్ హౌస్ సర్జన్లకు అలోపతి హౌస్ సర్జన్లతో సమానంగా స్టైపెండ్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆయుష్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్‌లోని అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ఉ ఆసుపత్రి హౌస్ సర్జన్లు మంగళవారం నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ ఆందోళనకు టీఆర్ఎస్ గ్రేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు సంఘీభావం ప్రకటించి, హౌస్ సర్జన్ల డిమాండ్లు న్యాయమైనవేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ రాష్ట్ర నేత డాక్టర్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆయుష్ హౌస్ సర్జన్లు కూడా అలోపతి హౌస్ సర్జన్ల మాదిరిగానే ఓపీ, ఐపీ సేవలు, అత్యవసర వైద్య సేవలు, రోగుల పర్యవేక్షణ, క్లినికల్ విధులు, నైట్ డ్యూటీలు నిర్వహిస్తున్నప్పటికీ, స్టైపెండ్ విషయంలో మాత్రం వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన బాధ్యతలు నిర్వర్తిస్తున్న వైద్య విద్యార్థులకు అసమాన వేతన విధానం అమలు చేయడం తగదన్నారు. తెలంగాణలో ప్రస్తుతం ఆయుష్ హౌస్ సర్జన్లకు నెలకు రూ.13,754 మాత్రమే స్టైపెండ్ అందుతుండగా, అలోపతి హౌస్ సర్జన్లకు రూ.29,972 చెల్లిస్తున్నారని గుర్తు చేశారు. ఒకే ప్రభుత్వ పరిధిలో ఒకే విధమైన సేవలు అందిస్తున్నప్పటికీ ఇంతటి వ్యత్యాసం కొనసాగడం సమానత్వ సూత్రానికి విరుద్ధమని విమర్శించారు. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో అలోపతి, ఆయుష్ హౌస్ సర్జన్లిద్దరికీ సమానంగా నెలకు రూ.26 వేల స్టైపెండ్ చెల్లిస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, అక్కడ అమలవుతున్న సమానత్వం తెలంగాణలో ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. 2009లో జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం.77 ప్రకారం రెండు విభాగాల హౌస్ సర్జన్లకు సమాన స్టైపెండ్ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, తెలంగాణలో ఆ నిబంధనను ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం విచారకరమన్నారు. ఆయుష్ వైద్య విధానాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం ప్రకటిస్తూనే, అదే రంగంలో సేవలందిస్తున్న హౌస్ సర్జన్లకు కనీస న్యాయం చేయకపోవడం బాధాకరమని వెంకటేశ్వర్ రావు అన్నారు. తక్కువ స్టైపెండ్ కారణంగా అనేక మంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కుటుంబాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి "సమాన పనికి సమాన స్టైపెండ్" సూత్రాన్ని అమలు చేయడంతో పాటు, జి.ఓ.ఎం.ఎస్. నెం.77ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో స్టైపెండ్ పెంపు జరిగిన ప్రతిసారీ ఆయుష్ హౌస్ సర్జన్లకు కూడా అదే మేరకు వర్తించేలా శాశ్వత విధానాన్ని రూపొందించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని తెలంగాణ ఆయుష్ జాయింట్ యాక్షన్ కమిటీ స్పష్టం చేసింది. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరిస్తూ, అన్ని ప్రభుత్వ ఆయుష్ వైద్య కళాశాలల హౌస్ సర్జన్లు, విద్యార్థులు ఉద్యమానికి సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆయుష్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు, హౌస్ సర్జన్లు, వైద్య విద్యార్థులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో అమ్మాపురంలో తిరంగా ర్యాలీ

తొర్రూరు, ఆగస్ట్ 12 వాయిస్ టుడే : ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా బుధవారం తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో బీజేపీ తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షులు గట్టు రాంబాబు ఆధ్వర్యంలో జాతీయ జెండాలు చేతబూని పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి తిరంగా ర్యాలీ నిర్వహించారు.స్థానిక హైస్కూల్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకూ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలు తెంచడం కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన లక్షలాదిమంది దేశభక్తుల త్యాగాలను స్మరించుకుంటూ రాబోయే తరాలకు ఆనాటి స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాడిన అమరుల వీరోచిత పోరాట స్ఫూర్తిని అందించడానికి ధేశ వ్యాప్తంగా తిరంగ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటి చెప్పి అమరులకు నివాళులు అర్పించడం ప్రతీ ఒక్క భారతీయుని కర్తవ్యం అని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు నాయకులు అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిమ్మల సంపత్, మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ భాస్కర్ నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు గుండా సురేష్, బూత్ అధ్యక్షులు డొనుక శ్రీరాములు, విద్యార్థులు పాల్గొన్నారు.





## సంపూర్ణ ఉద్యోగ భద్రతతో కూడిన విలీనమే లక్ష్యం

### టీఎంయూ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అశ్వత్థామ రెడ్డి

తొర్రూరు, ఆగస్ట్ 12 వాయిస్ టుడే: తెలంగాణ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అశ్వత్థామ రెడ్డి బుధవారం సుడిగాలి పర్యటనలో భాగంగా తొర్రూరు డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్, ఎమ్ ఎఫ్ , ఎస్టిఐ అధికారులతో పాటు డిపోలో అందుబాటులో ఉన్న 100 మందికి పైగా కార్మికులను ముఖాముఖిగా కలుసుకుని కార్మికుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా అశ్వత్థామ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ మజ్దూర్ యూనియన్ విజయానికి ప్రతి కార్మికుడు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించే విధంగా ప్రభుత్వంలో విలీనం చేయడమే తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత కోసం ఐక్యంగా పోరాడితేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని వివరించారు. కార్మికులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం యూనియన్ తరఫున నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కార్మికుల నుంచి విశేష స్పందన లభించింది. డిపో సెక్రటరీ రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో కార్మికులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్వైజర్ మల్లికార్జున్, స్టేషన్ మేనేజర్ తొర్రూరు, ప్రెసిడెంట్ బి.కె. స్వామి, చైర్మన్ పద్మయ, గ్యారేజ్ సెక్రటరీ వెంకన్న, ఉమెన్స్ వింగ్ కోఆర్డినేటర్ నిర్మల తదితర నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. "కార్మికుల ఐక్యతే బలం -- సంపూర్ణ ఉద్యోగ భద్రతే లక్ష్యం" అనే నినాదంతో తెలంగాణ మజ్దూర్ యూనియన్ ముందుకు సాగుతుందని నాయకులు తెలిపారు.



## అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూంలు పంపిణీ చేయాలి

తొర్రూరు, ఆగస్ట్ 12 వాయిస్ టుడే : తొర్రూర్ పట్టణంలోని గోపాలగిరి క్రాస్ రోడ్ లో గత ప్రభుత్వం కట్టిన 280 డబల్ బెడ్ రూమ్ లను అర్హులైన పేదలకు వెంటనే పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ తోరూర్ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ కోరారు. బుధవారం రోజు పాలకుర్తి క్యాంప్ ఆఫీస్ లో స్థానిక శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డికి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు అందరు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత ఐదు సంవత్సరాలుగా నిర్మాణం పూర్తయి ఉన్న 280 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కోరారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులలో అనేకమంది నాయకులు ప్రజలకు ఆందోళన కలిగించే ప్రచారాలు చేయడం వల్ల, పేదలు ఆందోళనకు గురవుతున్నారని, అర్హులైన వాళ్లు అందులో నా పేర్లు ఉంటాయో లేవో అని కొంతమంది లీడర్లకు దగ్గరగా ఉన్న వ్యక్తుల పేర్లు వచ్చాయని కింద ప్రచారం చేయడం వల్ల దానిని దృష్టిలో ఉంచుకొని లబ్ధిదారుల ఎంపిక చేయాలని వారు స్థానిక శాసనసభ్యులు దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. లబ్ధిదారుల ఎంపికలో అధికారులు నిష్పక్షపాతంగా అర్హులైన వారినే ఎంపిక చేయాలని, వీలైనంత తొందరగా ఇండ్ల పంపిణీ చేయాలని వారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జమ్మల శ్రీను, డొనక దుర్గయ్య, తిమ్మిడి రవి, మల్లయ్య, రాధ, వరలక్ష్మి, షమీనా, భాగ్య, అందే మంజుల, పల్లె పద్మ, నాగరాణి, పంపన శోభ, హుస్సేన్, కలమ్మ, రాజేశ్వరి, చెన్నమ్మ పాల్గొన్నారు.

## అనాథ పిల్లల మధ్య ఘనంగా శ్రియ జన్మదిన వేడుకలు

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి (వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి) కోటగిరి: నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం ఎక్లాస్పూర్‌లోని అనాథ పిల్లల మధ్య కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూపాల శంకర్ కూతురు లావణ్య అంబయ్య కూతురు శ్రియ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రియ జన్మదినాన్ని పురస్కరించుకుని అనాథ పిల్లలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి ఆప్యాయతను పంచుకున్నారు. జన్మదిన వేడుకలను నిరుపేద, అనాథ పిల్లల మధ్య జరుపుకోవడం ద్వారా మానవత్వాన్ని చాటుకున్నారు. పిల్లలతో కలిసి ఆనందంగా గడిపి, వారి ముఖాల్లో చిరునవ్వులు నింపారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమంగా నిర్వహించడం పలువురి ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు అనాథ ఆశ్రమా పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## హామీల అమలుకై ఉద్యమించండి




తొర్రూరు, ఆగస్ట్ 12 వాయిస్ టుడే : కేంద్రంలోని ఎన్డీఏ, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కోరుతూ ఉద్యమించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ కనీస మౌలిక వసతులను తీరుస్తామని అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడిచిన వాటి జోలికి పోవడం లేదని విమర్శించారు. రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం, ఎరువులు పెట్రోలు డీజిల్ వంటగ్యాసు ధరలు తగ్గింపు ఏటా రెండు కోట్ల ఉద్యోగాల కల్పన విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన చేస్తానన్న కేంద్ర ప్రభుత్వం వాటిని విస్మరించి కార్పోరేట్ కంపెనీలైన అదాని అంబానీ సేవలో తరిస్తున్నారని విమర్శించారు. ప్రజాపాలనంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగం కార్మికులు వ్యవసాయ కూలీలకు నిరుద్యోగులకు విద్యార్థి మహిళా రంగాలకు చేస్తానిచ్చిన 421 హామీలను విస్మరించి రింగ్ రోడ్ అభివృద్ధి మూసి ప్రక్షాళన అంటూ ప్రజలను పక్కతోవ పట్టిస్తున్నారని విమర్శించారు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కోసం దశలవారీగా ఆందోళనకు సిద్ధం కావాలని రవి పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ ఐక్య ఉద్యమాలను తీవ్రతరం చేయాలని అందుకు అన్ని వర్గాల ప్రజలు కలిసి కావాలని కోరారు. డివిజన్ నాయకులు జక్కుల యాకయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డివిజన్ నాయకులు ఊడుగుల రాములు, బూర్గుల మోష ,సిగ్గం యాకయ్య, చింతా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 11వ డివిజన్ పలు అపార్ట్మెంట్‌లో మలేరియా నివారణ చర్యలు



వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 12 : దేశాయి పేట్ 11 డివిజన్ లోని పలు కాలనీలలో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభారీల్లే అవకాశం ఉన్నందున డివిజన్ ప్రజలు పరిసరాల పరిశుభ్రతపట్ల అవగాహన తో ఉండాలని హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ కోరడమైనది.బుధవారం నాడు ఏనుమాముల రోడ్ లోని విశ్వ శ్రీ రెసిడెన్సీ పంపు స్ప్రేర్ లో ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది అలాగే సాయంత్రం వేళలో దోమల పొగమందు కొట్టడం జరిగింది. అపార్ట్మెంట్ వాసులు ఈ సందర్భంగా అధికారులకు సిబ్బంది కీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మలేరియా సిబ్బంది మహేష్ పవన్ నరేష పాల్గొన్నారు.



## ఆరెకటికల అభ్యున్నతికి కృషి చేస్తా...

### -వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

### -రంగసాయిపేటలో ఆరెకటిక స్మశానవాటిక అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 12 : ఆరెకటిక కులస్తుల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. నగరంలోని 43వ డివిజన్ నాయుడు పెట్రోల్ పంప్ వద్ద గల ఆరెకటిక కులస్తుల స్మశాన వాటిక అభివృద్ధి పనులకు బుధవారం ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పిస్తున్నామని అందులో భాగంగా ఆరెకటికలు అభ్యున్నతికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఆరె కటికలు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. 31 లక్షల నిధులతో ఆరె కటిక స్మశాన వాటికలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే నాగరాజు కు మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే తో పాటు మాజీ కార్పొరేటర్ లను ఆరెకటిక సంఘం బాధ్యులు ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఈదురు అరుణ విక్టర్ గుండు చందన పూర్ణచందర్, ఆరె కటిక సంఘం అధ్యక్షుడు రావుల బాలరాజు, ప్రధాన కార్యదర్శి రావుల నవీన్, కోశాధికారి రావుల రాజ్ కుమార్,ఉపాధ్యక్షులు రావుల ప్రవీణ్, బాధ్యులు రావుల గంగాధర్ రావుల నరేష్ సురేష్ మహేష్ రాజు హరీష్ ప్రణయ్,గోగికార్ నాగరాజు, భరత్, శ్రీకాంత్, నాగరాజు, విజయ్, టింగిలి కార్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ విశ్వకర్మ సంఘం మేడిపల్లి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

### ముఖ్య అతిథిగా హాజరైన పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి




మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 12 : శ్రీ విశ్వకర్మ సంఘం మేడిపల్లి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగింది, ఇట్టి కార్యక్రమమును సంఘ పెద్దలు కందోజు వెంకటాచారి మరియు కూరెళ్ల లక్ష్మీనారాయణ చారి ఆధ్వర్యంలో జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి చారి.హాజరు కావడం జరిగింది, నూతన కమిటీ అధ్యక్షులుగా బెజ్జంకి శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శులుగా శ్రీరామోజు వేణుచారి, కోశాధికారి మొలుపోజు రాజు చారి, ఉపాధ్యక్షులుగా పులిమామిడి కృష్ణ చారి, కాసోజు కృష్ణ బ్రహ్మాచారి సహాయ కార్యదర్శులుగా, మంద ఆనంద్,ఎర్రోజు శ్రీనివాస్ చారి,పోలోజు శ్రీనివాసచారి నియమితులై ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు మాట్లాడుతూ, స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు 21 సంవత్సరాలు ఏకతాటి పనిచేసిన వెంకటాచారి లక్ష్మీనారాయణ సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అందరూ అభినందించడం జరిగింది. సమావేశంలో సిరిపురం సర్వేశ్ చారి,జంగా చారి,రమేష్ చారి, పబ్బోజు శ్రీనివాస్ చారి, సోమాచారి, సుత్తోజు కుమార్ స్వామి,బాలా చారి, శంకరాచారి, రాములు చారి, బాలరాజు చారి, శ్రీనివాసచారి, రామాచారి,సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.




## ప్రతి ఇంట హర్ ఘర్ తిరంగా కార్యక్రమం జయప్రదం చేయండి

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 12 : హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతి ఇంటా ఒక పండుగలా జరుపుకుందాం - నరేష్ కుమార్ నర్సింగోజు. ఆగస్టు 15 దేశ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా ఘూర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి లోని ఉప్పల్ కోర్ట్ కాంప్లెక్స్ యందు కేంద్ర ప్రభుత్వ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ నరేష్ కుమార్ నర్సింగోజు ఆధ్వర్యంలో జాతీయ న్యాయవాదులంతా కలిసి కోర్ట్ కాంప్లెక్స్ నుండి హనుమాన్ దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క భారతీయుడు,పౌరుడు ఆగస్టు 15 వ తారీకు వరకు తమ తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని సగర్వంగా ఎగురవేసి, ఈ మహత్తర దేశభక్తి వేడుకలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల సుధాకర్, శ్రీకాంతుడు, రవి గౌడ్, వంశి క్రిష్ణ, చంద్ర శేఖర్,భారత్,నరేష్, జయ, సూర్యం స్వప్న,మల్లికార్జున్ పాల్గొన్నారు.



## హుజూర్‌నగర్ లైబ్రరీకి మహర్దశ..

### గ్రంథాలయంలో మౌలిక సదుపాయాల కల్పనకు

### - 5 లక్షల రూపాయలు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

హుజూర్ నగర్: ఆగస్టు, 12 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయం త్వరలోనే కొత్త హంగులు సంతరించు కోనుంది. బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రంథాలయంలోని వసతులను పరిశీలించిన కలెక్టర్.. విద్యార్థులు, నిరుద్యోగుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 5 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న కలెక్టర్ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించారు. పుస్తకాల లభ్యత, తాగునీరు, ఫర్నిచర్, వెలుతురు వంటి సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చదువుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకుల సంఖ్యకు అనుగుణంగా వసతులు పెంచాలని సూచించారు. మౌలిక వసతులకు రూ. 5 లక్షలు లైబ్రరీలో సివిల్ వర్క్స్, పెయింటింగ్, అదనపు కుర్చీలు, టేబుళ్లు, తాగునీటి సౌకర్యం కోసం రూ. 5 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నిధులతో వెంటనే పనులు చేపట్టి, గ్రంథాలయాన్ని పాఠకులకు మరింత చేరువ చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ ఏడిఏ రవి, తహసిల్దార్ కవిత, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ గ్రంథాలయ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

RNI No: TGTEL/25/A2049 VOICE OF PRAJALU వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం 13 ఆగస్టు 2026

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి..

### భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు, న్యాయవాది శేర్ల అనిల్ కుమార్



భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు, ప్రముఖ న్యాయవాది, లయన్ శేర్ల.అనిల్ కుమార్ ఇంటిపై వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగిరేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు యన్. రామచందర్ రావు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంట. రవికుమార్ సూచనల మేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగర వేయాలని అన్నారు. అంతేకాకుండా 2022 నుండి ప్రతి ఏటా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు,దేశభక్తిని చాటే ఈ మహా యజ్ఞంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి భారతీయుడి గర్వానికి ప్రతీక, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలని, దేశభక్తి, జాతీయ సమైక్యతకు ప్రతీకగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా బుధవారం తమ ఇంటి పై జాతీయ జెండాను ఎగురవేయడం జరిగిందనీ, ఈ సందర్భంగా మా కుటుంబ సభ్యులందరం కలిసి జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ప్రతిజ్ఞ చేశామనన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం ద్వారా దేశభక్తి భావనను మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా అనిల్ విజ్ఞప్తి చేశారు.



## జాతీయ జెండాను ఎగరవేసిన బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు

వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 12: భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేర హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర నాయకులు జిల్లా ఆర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఓ సిటీ లోని తన నివాసం లో బుధవారం జాతీయ జెండా ను ఎగురా వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి భారతీయుడు జాతీయ జెండా పట్ల గౌరవాన్ని, దేశభక్తిని చాటాలని, హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతి ఇంటా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకుంటూ, జాతీయ జెండా స్ఫూర్తితో నూతన భారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, జిల్లా కార్యదర్శి మందా శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నే రవీందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కోమాకుల నాగరాజు, బిజెపి నాయకులు ఓని వెంకటేష్ పాల్గొన్నారు.



## కాజీపేట దర్గాకు చాదర్ సమర్పించిన దాస్యం వినయ్ భాస్కర్

కాజీపేట, ఆగస్టు 12(వాయిస్ టుడే): కాజీపేట హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబాని రహ్మతుల్లాహి అలైహి దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కాజీపేట దర్గాకు ఘనంగా చాదర్ సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో మైనార్టీ విభాగం నాయకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు భక్తిశ్రద్ధలతో చాదర్‌ను కాజీపేట దర్గాకు తీసుకెళ్లారు. దర్గా వద్ద దాస్యం వినయ్ భాస్కర్ చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాజీపేట దర్గా సర్వమత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ప్రశాంతంగా జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజల మధ్య సోదరభావం మరింత పెంపొందాలని కోరుకున్నామని చెప్పారు. ప్రతి ఏటా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని చాదర్ సమర్పించడం సంప్రదాయంగా వస్తోందని దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ విభాగం ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంగి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





### నేరాల నియంత్రణ లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి

### సైబర్, గల్ఫ్ మోసాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి

### గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి

వేములవాడ, ఆగస్ట్ 12 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే వార్షిక తనిఖీల్లో భాగం గా రుద్రంగి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భం గా పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్‌ను పరిశీలించి సిబ్బందిని అభినందించారు. అనంతరం స్టేషన్ పరిధి లో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పెట్రోలింగ్, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించారు. కేసుల దర్యాప్తు లో వేగం, సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాతంగా వ్యవహరిం చాలని సూచించారు. సిసిటీఎన్ఎస్ (జజుచీూ) లో అందుబాటు లోకి వస్తున్న అధునాతన సాంకేతికతను సిబ్బంది సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్ లో డేటా నమోదు, దర్యాప్తు ప్రక్రియలో పారదర్శకత, నేరాల నియంత్రణకు సాంకేతికత కీలకమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సైబర్ మోసాలు, గల్ఫ్ ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. నకిలీ ఉద్యోగ ప్రకటనలు, వీసా మోసాలు, నకిలీ ఏజెంట్లు, సోషల్ మీడియా మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. బ్లూ కోల్ట్, పెట్రోకార్ సిబ్బంది గ్రామాల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేసి అనుమానితులు, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం పై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్టేషన్ పరిధి లోని సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి అవి నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 'నేను సైతం' కార్యక్రమం లో భాగంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, నేరాల నియంత్రణ లో వాటి పాత్రను తెలియజేస్తూ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. ఈ తనిఖీ లో డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ రవీందర్, ఎస్ఐ మోతీలాల్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## పదవులు వస్తాయి పోతాయి... ప్రజల్లో నిలిచేది మంచితనం: మాజీ మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 12, (వాయిస్ టుడే): అధికారం శాశ్వతం కాదని... చేసిన మంచి పనులు కలకాలం నిలిచి పోతాయని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి లో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ... నాడు బిఆర్ఎస్ పాలన లో ముఖ్యమంత్రి గా కేసీఆర్ పెద్దలకు మంచి చేసే కార్యక్రమాలను రూపొందించారు. పేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేలా పథకాలు అమలు చేశారు. అందు లో భాగం గానే కంటి చూపు విషయం లో ప్రజలు శ్రద్ధ తీసుకోవాలని ఉద్దేశం తో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించకపోవడం సరైనది కాదన్నారు. కెసిఆర్ పాలన లో ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేదలను ఆదుకున్నామని గుర్తు చేశారు. అధికారం శాశ్వతం కాదని, ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. తమ హయాం లో పేదల కోసం అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలను వారికి అందించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం పై కూడా ఉందన్నారు. ప్రజల కు మంచి చేస్తేనే ప్రభుత్వాలకు మంచి పేరు వస్తుందన్న విషయం గుర్తుంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు, కొండూరు రవీందర్రావు, తోట ఆగయ్య, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## జీఆర్ఎంబీ ఎజెండా నుంచి తెలంగాణ ప్రాజెక్టులను తొలగించాలి

### వినోద్‌కుమార్,గంగుల డిమాండ్

కరీంనగ్,ఆగస్టు 12(వాయిస్ టుడే): ఈనెల 18న హైదరాబాద్‌లో జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు 18వ సమావేశ ఎజెండా నుంచి తెలంగాణ ప్రాజెక్టులను వెంటనే తొలగించాలని మాజీ ఎంపీ బి.వినోద్‌కుమార్,మాజీ మంత్రి,ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. నగరంలోని గంగుల నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే నీళ్ల కోసం జరిగిన పోరాటమని,కేసీఆర్ హయాంలో అన్ని చట్టబద్ధమైన అనుమతులతోనే ప్రాజెక్టులను నిర్మించినట్లు స్పష్టం చేశారు.తెలంగాణలోని 7 ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి ఎజెండా పంపడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.దీనిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఏ విధంగా స్పందిస్తారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. వచ్చిన అనుమతులను రద్దు చేయాలని కోరడం,దాన్ని ఎజెండాలో పెట్టడం సరికాదన్నారు.తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న భాజపా,కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్‌లో ఈ అంశంపై ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేయాలని అడుగుతుంటే ఎంపీలు మౌనం వహించడం సిగ్గుచేటని మండిపడ్డారు.వెంటనే ఎంపీలందరూ దిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి,జీఆర్ఎంబీ ఎజెండా నుంచి ఆ ప్రాజెక్టుల తొలగింపునకు పార్లమెంట్ వేదికగా గట్టిగా కొట్లాడాలని సూచించారు. ఒకవేళ అనుమతులు రద్దు చేస్తే రాష్ట్రంలో విపత్కర పరిస్థితులు తలెత్తుతాయని హెచ్చరించారు.ఈనెల 18లోగా ప్రాజెక్టులను జీఆర్ఎంబీ ఎజెండా నుంచి తొలగించాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్రమైన ఆందోళనలు చేపడతామని నేతలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ తో పాటు,మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్,మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్,బారసా నాయకులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టిచర్ సెరిమనీ



కరీంనగర్,ఆగస్టు 12(వాయిస్ టుడే): విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని నారాయణ పాఠశాలల ఏజీఎం చైతన్య రావు విద్యార్థులకు సూచించారు. నారాయణ హై స్కూల్ లో ఇన్వెస్టిచర్ సెరిమనీ (విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమం) ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎంపికైన హెడ్ బాయ్, హెడ్ గర్ల్,జూనియర్ హెడ్ బాయ్, జూనియర్ హెడ్ గర్ల్,హౌస్ కెప్టెన్లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి రమ్య మాట్లాడుతూ విద్యార్థి నాయకత్వం ద్వారా క్రమశిక్షణ,బాధ్యత, సమయపాలన,సేవాభావం మరియు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థి నాయకులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఎంపికైన విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు మరియు బాధ్యతల గుర్తింపుగా సాష్‌లు అందజేశారు.అనంతరం విద్యార్థి నాయకులు పాఠశాలనియమాలను పాటిస్తూ తమ బాధ్యతలను నిజాయితీగా నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిఎం గోపాల్ రెడ్డి,ఏజీఎం చైతన్ రావు,పాఠశాలప్రధానోపాధ్యాయులు పి రమ్య, అకాడమిక్ డీన్ సంపత్,విపీస్,ఏవో సతీష్,పిఈటి సుదర్శన్,ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థులు నూతన విద్యార్థి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.




## ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

### పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్,బీజేపీ నాయకులు

కరీంనగర్,ఆగస్టు 12(వాయిస్ టుడే): నగరంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ఘనంగా నిర్వహించారు. నగరంలోని ప్రధాన వీధుల గుండా టవర్ సర్కిల్ వరకు నిర్వహించిన జాతీయ జెండా ర్యాలీలో విద్యార్థులు,యువత, మహిళలు మరియు వందలాది మంది ప్రజలతో కలిసి చేతుల్లో జాతీయ పతాకాలను పట్టుకొని పాల్గొన్నారు.దేశభక్తి నినాదాలతో సాగిన ఈ ర్యాలీ నగర ప్రజల్లో దేశభక్తి భావనను మరింత పెంపొందించేలా నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయడం ద్వారా దేశ సమైక్యత,జాతీయ గౌరవం మరియు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రజలు విస్తృతంగా విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై.సునీల్ రావు,బీజేపీ సెంట్రల్ జోన్ అధ్యక్షుడు తనుకు సాయికృష్ణ, కార్పొరేటర్లు గుగ్గిల్లపు రమేష్,వంగల పవన్,ఒంటెల సత్యనారాయణరెడ్డి,తాటి ప్రభావతి,గొట్టుముక్కల ఉమారాణి వెంకటరమణ,దేవసాని సరస్వతి సత్యనారాయణ,కో ఆప్షన్ సభ్యులు బల్బీర్ సింగ్,కన్న కృష్ణ,నాయకురాలు వరాల జ్యోతి,బీజేపీ నాయకులు,కార్యకర్తలు, విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**